RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 17, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, మంగళవారం - 22 - ఏప్రిల్ - 2025 , వెల రూ.5/-

అణ్వస్త్రాలకు బదులుగా చైనా హైడ్రోజన్ బాంబు..

## పరీక్ష విజయవంతం



అణుబాంబు అంతటి విధ్వంసం సృష్టించగల హైడ్రోజన్ బాంబు పేలినప్పుడు తప్ప తదనంతర దుష్పరిణామాలు లేని బాంబు ఇప్పటికే అమెరికా, రష్యా వద్ద హైడ్రోజన్ బాంబులు

అబిడ్స్ చౌరస్తాకు వస్తావా

## కేటీఆర్ కు ఎంపీ ఈటల రాజేందర్ సవాల్

2లో



గత పదేళ్లలో తెలంగాణకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసింది తెలంగాణకు కేంద్రం చేసింది అనే దానిపై చర్చకు వస్తావా హైదరాబాద్ ప్రశాంతంగా ఉండాలంటే బీజేపీకి ఓటు వేయాలి

ఝార్ఖండ్ లో భారీ ఎన్ కౌంటర్..

## పెద్ద సంఖ్యలో మావోలు మృతి



బొకారో జిల్లా 'లుగు' కొండల్లో భారీ ఎన్ కౌంటర్ ఎనిమిది మంది మావోలను కాల్చి చంపిన బలగాలు



2

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ లేఖ

'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని లేఖ

అంబేద్కర్, రోహిత్ వేముల ఎదుర్కొన్న వివక్ష మరెవరూ ఎదుర్కోకూడదన్న రాహుల్



2

## నకిలీ 500 నోట్లు వస్తున్నాయ్ జాగ్రత్త.. ఎలా గుర్తించాలో చెప్పిన హోంశాఖ

చలామణిలోకి రూ.500 నకిలీ నోట్లు

# తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణం

## రికార్డు ఉష్ణోగ్రతలు, భారీ వర్షాలు

- ఈ జిల్లాలకు తీవ్ర హెచ్చరిక..!!
- ఉదయం సమయంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు
- సాయంత్రం సమయానికి ఈదురు గాలులతో వర్షాలు
- ఏపీలో ఎండ తీవ్రత కొనసాగుతోంది
- ఈ వేసవిలోనే తొలిసారి తిరుపతిలో 43.6 డిగ్రీల గరిష్ఠ అత్యధిక ఉష్ణోగ్రత నమోదు





అమరావతి/హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణం కొనసాగుతోంది. ఉదయం సమయంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. సాయంత్రం సమయానికి ఈదురు గాలులతో వర్షాలు కురుస్తు న్నాయి. సీమ జిల్లాల్లో గాలిలో తేమశాతం తగ్గడంతో ప్రజలు తారెత్తిపోయారు. కోస్తాలో మధ్యాహ్న సమయంలో ఎండ తీవ్రత, ఉక్కపోతకు ప్రజలు ఉక్కిరిబిక్కిరయ్యారు. పలుచోట్ల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. ఇదే సమయంలో వాతావరణ శాఖ కీలక హెచ్చరికలు చేసింది.

రికార్డు ఉష్ణోగ్రతలు

ఏపీలో ఎండ తీవ్రత కొనసాగుతోంది. ఈ వేసవిలోనే తొలిసారి తిరుపతిలో 43.6 డిగ్రీల గరిష్ఠ అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. మిగతా..2లో

రూ. 1,00,000 మార్కు

## చేరుకున్న బంగారం ధర..

- బలహీనపడుతున్న డాలర్, వాణిజ్య ఉద్రిక్తతలు పసిడి ధర పెరుగుదలకు కారణం
- సురక్షిత పెట్టుబడుల వైపు ఇన్వెస్టర్ల మొగ్గు
- ఈ ఏడాది సుమారు రూ.20,000 పెరిగిన బంగారం ధర
- అనిశ్చితి నేపథ్యంలో బంగారాన్ని కొనుగోలు చేస్తున్న వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు



ఢిల్లీ: బంగారం ధరలు ఆల్ టైమ్ గరిష్ఠానికి చేరుకున్నాయి. అమెరికా-చైనా సుంకాల యుద్ధం నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత మిగతా..2లో

మోదీ పర్యటనతో అమరావతి పనులు

## ఊపందుకుంటాయి

### మే 2న ఏపీకి ప్రధాని మోదీ

- ఏపీ పర్యటనలో భాగంగా మే 2న సాయంత్రం 3 గంటలకు ఆయన గన్నవరం చేరుకుంటారు
- ప్రధాని పర్యటన ఏర్పాట్లపై మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, నారాయణ, ఉన్నతాధికారులతో సమీక్ష
- సభావేదిక వద్దకు చేరుకునేందుకు 7 రహదారులు ఉన్నాయని, అన్ని మార్గాల్లోనూ వేదిక వద్దకు చేరుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం



అమరావతి: ప్రధాని మోదీ పర్యటనతో అమరావతిలో పనులు మరింత ఊపందుకుంటాయని ఏపీ మంత్రులు తెలిపారు. ఏపీ పర్యటనలో భాగంగా మే 2న సాయంత్రం 3 గంటలకు మిగతా..2లో

# బోస్టన్: ఈసీ రాజీ పడింది..

## ఆ వ్యవస్థలోనే ఏదో తప్పిదం ఉంది

- మహా ఎన్నికలకు సంబంధించిన వీడియోలు చూపించాలి
- రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు
- అలా అడగడానికి వీలు లేదంటూ చట్టాన్ని కూడా మార్చేశారు"
- ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రాహుల



న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల వ్యవస్థ రాజీ పడినట్లు కనిపిస్తోందని, ఆ వ్యవస్థలోనే ఏదో తప్పు ఉందంటూ వ్యాఖ్యానించారాయన. ఈ క్రమంలో మహారాష్ట్ర ఎన్నికల ప్రస్తావననూ ఆయన తీసుకొచ్చారు. అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ .. ఆదివారం బోస్టన్‌లో ప్రవాస భారతీయులు పాల్గొన్న ఓ కార్యక్రమంలో ప్రసంగించారు. "ఇటీవల మహారాష్ట్ర ఎన్నికల్లో 5.30 గంటల నుంచి 7.30 గంటల మధ్య 65 లక్షల మంది ఓటు వేసినట్లు ఎన్నికల సంఘం చెప్పింది. ఒక్కో ఓటర్ ఓటు వేయడానికి 3 నిమిషాల సమయం పడుతుంది. అలాంటప్పుడు మిగతా..2లో

# ఎక్స్పోలోని భారత పెవిలియన్‌లో

## తెలంగాణ జోన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది



- ఒసాకా ఎక్స్పోలో పాల్గొన్న భారతదేశంలోని తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలవడం విశేషం
- ప్రతి ఐదేళ్లకు ఒసాకా ఎక్స్పోను నిర్వహిస్తారు
- ఈ వేదిక ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించే దిశగా తెలంగాణ అడుగులు

హైదరాబాద్: జపాన్‌లోని ఒసాకాలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక ఒసాకా ఎక్స్పోలో తెలంగాణ పెవిలియన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ప్రారంభించారు. ఎక్స్పోలోని భారత పెవిలియన్‌లో తెలంగాణ జోన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి ఐదేళ్లకు ఒసాకా ఎక్స్పోను నిర్వహిస్తారు. ఒసాకా ఎక్స్పోలో పాల్గొన్న భారతదేశంలోని తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలవడం విశేషం. ఒసాకా ఎక్స్పో వేదికపై తెలంగాణ తన వైవిధ్యమైన సంస్కృతి, అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక అనుకూల వాతావరణం, సాంప్రదాయ కళలు, పర్యాటక ఆకర్షణలను ప్రపంచ వ్యాప్తంగా వచ్చే సందర్శకులకు ప్రదర్శించనుంది. తెలంగాణ పెవిలియన్‌లో రాష్ట్ర సాంకేతిక పురోగతి, సాంస్కృతిక వారసత్వం, పర్యాటక సంపదను ప్రతిబింబించే ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ఈ వేదిక ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించే దిశగా తెలంగాణ అడుగులు వేస్తోంది.

జాతీయ సివిల్ సర్వీసుల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్ సర్వీసెస్ అధికారులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభివృద్ధి, సుపరిపాలనలో సివిల్ సర్వీసెస్ అధికారులు పోషించే కీలక పాత్రను స్మరించే రోజుగా ఈ దినం నిలుస్తుందని ముఖ్యమంత్రి తమ సందేశంలో పేర్కొన్నారు. ప్రజాప్రయోజన విధానాల రూపకల్పన, అమలులో సివిల్ సర్వీసెస్ అధికారులు కీలక పాత్ర పోషిస్తారని, వారి అంకితభావంతో కూడిన సేవ రాష్ట్ర, దేశ పురోగతికి గణనీయంగా దోహదపడుతుందని ఆయన నొక్కిచెప్పారు. సమగ్రత, జవాబుదారీతనం, ప్రజా సంక్షేమ విలువలను నిలబెట్టడంలో వారి ప్రయత్నాలను ప్రశంసిస్తూ, సివిల్ సర్వీసెస్ అధికారుల అచంచల నిబద్ధత, వృత్తి నైపుణ్యాన్ని ముఖ్యమంత్రి గారు కొనియాడారు.

తెలంగాణ సెక్రటరియేట్‌లో

## నకిలీ ఉద్యోగుల కలకలం..

- సెక్రటేరియట్ భద్రత ఏర్పాట్లు, సీఎం ఎంట్రీ, ఎగ్జిట్ సీసీ కెమెరాల నిఘాపై జీఏడీ ఆరా
- సీఎం రేవంత్‌రెడ్డి ఎంట్రీ ,ఎగ్జిట్ మార్గాల్లో సీసీ కెమెరాలు లేకపోవడంతో ఎస్పీఎఫ్‌పై జీఏడీ ఆగ్రహం వ్యక్తం
- మొత్తం 246 సీసీ కెమెరాలు మరో 30 కెమెరాలు పెట్టే యోచనలో ఉన్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి



హైదరాబాద్ : తెలంగాణ సెక్రటరియేట్‌లో నకిలీ ఉద్యోగుల కలకలంపై సీఎం రేవంత్ సర్కార్ సీరియస్ అయ్యింది. సెక్రటేరియట్ భద్రత ఏర్పాట్లు, సీఎం ఎంట్రీ, ఎగ్జిట్ సీసీ కెమెరాల నిఘాపై జీఏడీ ఆరాతీ తీసింది. అయితే సీఎం రేవంత్‌రెడ్డి ఎంట్రీ ,ఎగ్జిట్ మార్గాల్లో సీసీ కెమెరాలు లేకపోవడంతో ఎస్పీఎఫ్‌పై జీఏడీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటికే సెక్రటరియేట్ మిగతా..2లో



2లో

## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

ఈస్టర్ సందర్భంగా ఆయన పేరిట సందేశం వెలువడగా..

కొన్ని గంటలకే ఆయన మృతి

గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధపడ్డ పోప్ ఫ్రాన్సిస్

## కాంగ్రెస్, బీఆర్ఎస్ కావాలనే ఎన్నికలకు దూరంగా ఉన్నాయి

- అక్కడ బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పని చేస్తున్నాయి
- ఈ రెండు పార్టీలు మజ్లిస్ పార్టీకి అండగా నిలబడుతున్నాయని ఆరోపణ
- ఓటు వేయకుండా కార్పొరేటర్లను బీఆర్ఎస్ అగ్రనేతలు బెదిరిస్తున్నారని ఆగ్రహం



శుభోదయ



## నైట్ క్లబ్ బౌన్సర్ నుంచి వాటికన్ వరకు...

# పోప్ ఫ్రాన్సిస్ జీవిత ప్రస్థానం ఇదిగో!

## వాటికన్‌లో పోప్ ఫ్రాన్సిస్ తుదిశ్వాస




### పోప్ ఫ్రాన్సిస్ అసలు పేరు జార్జ్ మారియో బెర్గోగ్లియో అర్జెంటీనాలో జననం

ఢిల్లీ: ప్రపంచ క్యాథలిక్ చర్చి అధినేత పోప్ ఫ్రాన్సిస్ (88) సోమవారం నాడు వాటికన్‌లో కన్నుమూశారు. ఈస్టర్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన మరుసటి రోజే, ఏప్రిల్ 21న ఆయన తుదిశ్వాస విడిచినట్లు వాటికన్ అధికారికంగా ప్రకటించింది. వాటికన్‌లోని కాసా శాంటా మార్టా నివాసంలో స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 7:35 గంటలకు పోప్ ఫ్రాన్సిస్ స్వర్గస్థులయ్యారని వాటికన్ న్యూస్ తమ వెబ్‌సైట్‌లో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పోప్ ఫ్రాన్సిస్‌కు ఫిబ్రవరి 18న డబుల్ న్యుమోనియా ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. అప్పటి నుంచి ఆయన ఆరోగ్యం క్షీణిస్తూ వచ్చింది. పోప్ మరణవార్తను అపోస్టోలిక్ ఛాంబర్ కామెర్లెంగో, కార్డినల్ కెవిన్ ఫారెల్ ధృవీకరించారు.

**సాధారణ వ్యక్తి నుంచి పోప్ వరకు అసాధారణ ప్రస్థానం**

పోప్ ఫ్రాన్సిస్ అసలు పేరు జార్జ్ మారియో బెర్గోగ్లియో. ఆయన డిసెంబర్ 1936 17న అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్‌లో జన్మించారు. ఇటలీ నుంచి వలస వచ్చిన మారియో జోస్ బెర్గోగ్లియో, రెజీనా మరియా సివోరి దంపతుల ఐదుగురు సంతానంలో ఆయనే పెద్దవారు. తండ్రి అకౌంటెంట్ కాగా, తల్లి ఇటాలియన్ వలసదారుల కుమార్తె. క్రైస్తవ మతగురువుగా మారడానికి ముందు, జార్జ్ మారియో బెర్గోగ్లియో పలు సాధారణ ఉద్యోగాలు చేశారు. నైట్‌క్లబ్‌లో బౌన్సర్‌గా, స్కూల్‌లో స్వీపర్‌గా, రసాయన ప్రయోగశాలలో టెక్నీషియన్‌గా పనిచేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. 2013లో రోమ్‌లోని ఒక చర్చిలో మాట్లాడుతూ, తాను నేలలు తుడవడం, కెమికల్ ల్యాబ్‌లో పనిచేయడం, హైస్కూల్‌లో బోధించడం, చివరికి క్లబ్బులలో గొడవ చేసేవారిని నియంత్రించడానికి బౌన్సర్‌గా కూడా పనిచేశానని ఆయన గుర్తుచేసుకున్నారు. అయితే, బౌన్సర్‌గా తన అనుభవాల గురించి లేదా అవి తన నాయకత్వాన్ని ఎలా ప్రభావితం చేశాయనే దానిపై ఆయన వివరాలు పంచుకోలేదు. బదులుగా, సాహిత్యం, మనస్తత్వశాస్త్రాన్ని బోధించడం ద్వారా ప్రజలను తిరిగి చర్చి వైపు ఎలా తీసుకురావాలో నేర్చుకున్నానని ఆయన చెప్పినట్లు వాటికన్ పత్రిక 'ఎల్'ఒస్సెర్వటోర్ రొమానో' పేర్కొంది.

ఆధ్యాత్మిక మార్గం వైపు మళ్లడానికి ముందు, బెర్గోగ్లియో కెమిస్ట్రీ అభ్యసించి, టెక్నికల్ డిప్లొమా కూడా పొందారు. అయితే, తనకు ఎంతమాత్రం పరిచయం లేని, గతంలో ఎన్నడూ కలవని ఒక మతగురువుతో జరిగిన 'ఒప్పుకోలు' తన జీవితాన్ని శాశ్వతంగా మార్చివేసిందని, మతగురువు కావాలనే తన లోపలి పిలుపును అప్పుడే కనుగొన్నానని ఆయన ఒక సందర్భంలో పంచుకున్నారు. 1969 డిసెంబర్ 13న ఆయన జెస్యూట్ ఆర్డర్‌లో మతగురువుగా దీక్ష పొందారు. 1970లలో అర్జెంటీనాలో కఠినమైన నియంతృత్వ పాలన సమయంలో ఆయన ఆ దేశంలో జెస్యూట్ ఆర్డర్‌కు ప్రావిన్షియల్ సుపీరియర్‌గా నాయకత్వం వహించారు.

**చరిత్ర సృష్టించిన 'తొలి' పోప్**

పోప్ ఫ్రాన్సిస్ అనేక 'తొలి' ఘనతలకు ప్రతీక. అమెరికా ఖండాల నుంచి ఎన్నికైన తొలి పోప్ ఆయనే. జెస్యూట్ ఆర్డర్ నుంచి పోప్ పదవిని చేపట్టిన తొలి వ్యక్తి కూడా ఆయనే. పేదలు, అణగారిన వర్గాల పట్ల అపారమైన సేవాభావం కలిగిన సెయింట్ ఫ్రాన్సిస్ ఆఫ్ అస్సిసి స్ఫూర్తితో 'ఫ్రాన్సిస్' అనే పేరును స్వీకరించిన తొలి పోప్ కూడా ఆయనే. 2013లో చారిత్రాత్మకంగా పోప్‌గా ఎన్నిక కావడానికి ముందు, ఆయన కార్డినల్ జార్జ్ మారియో బెర్గోగ్లియోగా బ్యూనస్ ఎయిర్స్ ఆర్చ్ బిషప్‌గా సేవలందించారు. 'ఫ్రాన్సిస్' అనే పేరును ఎంచుకోవడం వినయం, కరుణ, సేవ పట్ల ఆయన నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది. శతాబ్దాల తర్వాత ఐరోపాయేతర ప్రాంతం నుంచి ఎన్నికైన తొలి పోప్ కూడా ఫ్రాన్సిస్ కావడం విశేషం. క్రీ.శ. 731 నుంచి 741 వరకు చర్చిని నడిపిన సిరియాకు చెందిన గ్రెగొరీ-III తర్వాత ఈ ఘనత సాధించిన వారు ఆయనే. గొప్ప మానవతావాదిగా పేరొందిన ఆయన మరణం ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్యాథలిక్ సమాజానికి తీరని లోటు అనడంలో సందేహం లేదు.

## బోస్టన్: ఈసీ రాజీ పడింది.. ఆ వ్యవస్థలోనే ఏదో తప్పిదం ఉంది

మొదటి పేజి తరువాయి



అలాంటప్పుడు అంత తక్కువ వ్యవధిలో అంతమంది ఎలా ఓటు వేయగలరు?. అక్కడ ఏదో తప్పు జరిగిందని స్పష్టంగా తెలుస్తోంది" అని రాహుల్ అన్నారు. "ఎన్నికల సంఘం రాజీ పడినట్లు ఇక్కడే అర్థమవుతోంది. ఆ వ్యవస్థలోనే ఏదో తప్పిదం ఉంది. ఇదే విషయాన్ని నేను చాలాసార్లు ప్రస్తావించాను. మహా ఎన్నికలకు సంబంధించిన వీడియోలు చూపించాలని మేం అడిగాం. అందుకు ఈసీ తిరస్కరించింది. ఇప్పుడు అలా అడగడానికి వీలు లేదంటూ చట్టాన్ని కూడా మార్చేశారు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇదే వేదికగా ఆయన అమెరికా భారత్ మధ్య సంబంధాల గురించి కూడా మాట్లాడారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్.. సోమవారం బ్రౌన్ యూనివర్సిటీలో ప్రసంగించనున్నారు. ఇదిలా ఉంటే.. రాహుల్ గాంధీ ఈసీపై ఈ తరహా ఆరోపణలు చేయడం ఇదే తొలిసారి కాదు. అయితే.. రాహుల్ సహా పలువురు ప్రతిపక్ష నేతలు చేస్తున్న ఆరోపణలను ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు ఖండిస్తూ వస్తోంది. మరీ ముఖ్యంగా ఈవీఎంలను మేనేజ్ చేయొచ్చనే ఆరోపణలను కూడా తోసిపుచ్చుతూ వస్తోంది. అయినప్పటికీ వరుసగా ఆయా రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు, ఓటర్ల జాబితాల ఆధారంగా ప్రతిపక్షాలు ఈసీపై విమర్శలు గుప్పిస్తూనే ఉన్నాయి.

## తెలంగాణ సెక్రటరియేట్‌లో నకిలీ ఉద్యోగుల కలకలం..

మొదటి పేజి తరువాయి



ఇప్పటికే సెక్రటరియేట్ మొత్తం 246 సీసీ కెమెరాలు మరో 30 కెమెరాలు పెట్టే యోచనలో ఉన్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి. సీఎం ఎంట్రీ ఎగ్జిట్ మార్గాలతో పాటు కీలకమైన 6వ అంతస్తులో భద్రత పెంచాలని నిర్ణయం తీసుకున్నాయి. సాధారణ ప్రజలు ఎంట్రీ అయ్యే సౌత్ ఈస్ట్ గేటుతో పాటు ఇన్‌సైడ్ ఎంట్రీ వద్ద మరోసారి చెకింగ్ చేయనుంది. సెక్రటరియేట్‌లో రెండంచెల భద్రత వలయాన్ని ఎస్పీఎఫ్ మోహరించింది.

## అబిడ్స్ చౌరస్తాకు వస్తావా కేటీఆర్ కు ఎంపీ ఈటల రాజేందర్ సవాల్

హైదరాబాద్: గత పదేళ్లలో తెలంగాణకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసింది.. అదే తెలంగాణకు కేంద్రం చేసింది అనే దానిపై చర్చకు వస్తావా అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఎంపీ ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. అబిడ్స్ చౌరస్తాలో చర్చ పెట్టుకుందామా కేటీఆర్? అని ఈటల ప్రశ్నించారు. 'కాంగ్రెస్ నైజం దేశ వ్యాప్తంగా బట్టబయలైంది. మరొకవైపు కార్పోరేట్లరు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటేయొద్దని బీఆర్ఎస్ అప్రజాస్వామిక పిలుపునిచ్చింది. హైదరాబాద్ ప్రశాంతంగా ఉండాలంటే బీజేపీకి ఓటు వేయాలి. కేంద్ర నిధులతోనే హైదరాబాద్ అభివృద్ధి. మజ్లీస్, కాంగ్రెస్, బీఆర్ఎస్ లు కుటుంబ పార్టీలు. ముఖ్యమంత్రి గత విదేశీ పర్యటనలోనే లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. లక్షల కోట్ల పెట్టుబడులు ఎక్కడ కనపడటలేవు. ఉన్న ఉద్యోగాలు ఇక్కడ ఉడిపోతున్నాయి. కేసీఆర్ హయంలోనే మానవ సంబంధాలు దెబ్బతిన్నాయి. అంతకుముందు ఒక ఎమ్మెల్యే ఇంటికి ఇంకో ఎమ్మెల్యే వెళ్ళేవారు. ఇప్పుడు అది లేదు' అని ఈటల విమర్శించారు..

## మోదీ పర్యటనతో అమరావతి పనులు ఊపందుకుంటాయి

మొదటి పేజి తరువాయి



ఏపీ పర్యటనలో భాగంగా మే 2న సాయంత్రం 3 గంటలకు ఆయన గన్నవరం చేరుకుంటారని చెప్పారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, నారాయణ, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని వచ్చి వెళ్లేవరకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించామన్నారు. సభావేదిక వద్దకు చేరుకునేందుకు 7 రహదారులు ఉన్నాయని, అన్ని మార్గాల్లోనూ వేదిక వద్దకు చేరుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అధికారులందరికీ బాధ్యతలు అప్పగించినట్లు పురపాలకశాఖ మంత్రి నారాయణ తెలిపారు. వేదికపై మోదీ గంటపాటు ఉంటారని చెప్పారు. గత ఐదేళ్లు రాజధాని రైతులను అప్పటి ప్రభుత్వం ఇబ్బందులు పెట్టిందని, అందువల్ల రైతులను కూడా గౌరవించుకోవాలని నాదెండ్ల మనోహర్ అన్నారు. గత ప్రభుత్వం రాజకీయ కక్షతో పోలవరాన్ని, అమరావతిని నిలిపివేసిందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం పనులు పునఃప్రారంభమయ్యాయని, అమరావతి పనులను కూడా తిరిగి ప్రారంభించేందుకు ప్రధాని ఇక్కడికి వస్తున్నారని చెప్పారు. మే 2న రూ.లక్ష కోట్ల అభివృద్ధి పనులను మోదీ ప్రారంభిస్తారని అన్నారు.

## రూ. 1,00,000 మార్కు చేరుకున్న బంగారం ధర..

ఢిల్లీ: బంగారం ధరలు ఆల్ టైమ్ గరిష్ఠానికి చేరుకున్నాయి. అమెరికా-చైనా సుంకాల యుద్ధం నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడిగా భావించే పసిడి వైపు చూస్తున్నారు. బలహీనపడుతున్న డాలర్, అంతర్జాతీయ వాణిజ్య ఉద్రిక్తతలు బంగారం పెరుగుదలకు ప్రధాన కారణాలని విశ్లేషకులు భావిస్తున్నారు. సోమవారం నాడు ఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర ఒక్కరోజే రూ. 1,650 పెరిగి రూ. 99,800 వద్ద ముగిసింది. దీంతో జీఎస్టీ కలుపుకుంటే తుది ధర లక్ష రూపాయల మార్కును చేరుకుంది. శుక్రవారం సెలవు అనంతరం సోమవారం మార్కెట్లు ప్రారంభం కాగానే పసిడి పరుగులు పెట్టింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో కూడా జూన్ గోల్డ్ ఫ్యూచర్స్ కాంట్రాక్టులు రూ. 96,875 వద్ద ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయిని తాకాయి. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు బంగారం ధర సుమారు 26 శాతానికి పైగా అంటే సుమారు రూ. 20,000 పెరిగింది. డాలర్ ఇండెక్స్ గత మూడు నెలల్లో 10 శాతానికి పైగా క్షీణించి 99 మార్కు దిగువకు చేరింది. దీనికి తోడు అమెరికా-చైనా మధ్య కొనసాగుతున్న వాణిజ్య యుద్ధం, ప్రపంచ ఆర్థిక వృద్ధిపై నెలకొన్న ఆందోళనలు సురక్షిత పెట్టుబడిగా బంగారానికి డిమాండ్‌ను పెంచుతున్నాయి. ఈ భౌగోళిక, ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో పెట్టుబడిదారులు, వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని భారీగా కొనుగోలు చేస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో స్పాట్ గోల్డ్ ఔన్సు ధర 3,400 డాలర్ల సమీపంలో ట్రేడ్ అవుతోంది. వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేస్తుండటం, ఈటీఎఫ్ (ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్) పెట్టుబడులు పెరగడం కూడా ధరల పెరుగుదలకు దోహదపడుతున్నాయి. రాబోయే పండుగల సీజన్‌లో దేశీయంగా డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు, వెండి ధర కూడా సోమవారం కిలోకు రూ. 500 పెరిగి రూ. 98,500కి చేరుకుంది.

## తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణం

మొదటి పేజి తరువాయి

తిరుపతిలో 43.6 డిగ్రీల గరిష్ఠ అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే, నంద్యాల జిల్లా అవుకులో 42.6, తిరుపతి జిల్లా వెంకటగిరి, చిత్తూరు జిల్లా నగరి, ప్రకాశం జిల్లా పునుగోడులో 42.5, నెల్లూరు జిల్లా మునుబోలులో 42.4, పల్నాడు జిల్లా వినుకొండ, కడప జిల్లా ఉప్పలూరులో 42.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా మధ్యప్రదేశ్ నుంచి విదర్భ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు మీదుగా గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు విస్తరించిన ఉపరితలద్రోణి, ఎండ తీవ్రత ప్రభావంతో వాతావరణ అనిశ్చితి నెలకొంది. దీంతో కోస్తా, రాయలసీమలో పలుచోట్ల ఈదురుగాలులు, పిడుగులతో వర్షాలు కురిశాయి.

రానున్న అయిదు రోజులు

ఇదే సమయంలో వాతావరణ శాఖ బిగ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న ఐదు రోజుల్లో కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడా గంటకు 30 నుంచి 40 కి.మీ.ల వేగంతో బలమైన ఈదురుగాలులు, పిడుగులతో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఎండ తీవ్రత కొనసాగి పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు ఎక్కువగా నమోదవుతాయని అంచనాలు వెల్లడించింది. కాగా, సోమవారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని 31 మండలాల్లో తీవ్రంగా, 20 మండలాల్లో మోస్తరుగా వడగాడ్పులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అటు తెలంగాణలో మరో రెండు రోజులు వానలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

**వరుస వర్షాలు**

ఉపరితల ద్రోణి ప్రభావం కారణంగా.. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సోమ,మంగళవారాల్లో ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. హైదరాబాద్ నగ రంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలు, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదు రుగాలులతో కూడిన వర్షాలు కురిసాయి. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశాలున్నాయి. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా నల్లగొండ, వరంగల్, సూర్యాపేట, మహబూబాబాద్, జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది.

## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

వాటికన్ సిటీ: క్రైస్తవ మతపెద్ద పోప్ ఫ్రాన్సిస్(88) ఇక లేరు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మృతి చెందినట్లు వాటికన్ సిటీ వర్గాలు ప్రకటించాయి. ఈస్టర్ సందర్భంగా ఆయన పేరిట సందేశం వెలువడగా.. కొన్ని గంటలకే ఆయన మృతి చెందారని వీడియో సందేశం విడుదల చేయడం గమనార్హం. పోప్ ఫ్రాన్సిస్ అసలు పేరు జార్జ్ మారియో బెర్గోగ్లియో. అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్‌లో 1936 డిసెంబర్ 17న ఈయన జన్మించారు. 2013లో నాటి పోప్ బెనెడిక్ట్-16 రాజీనామా చేయడంతో ఫ్రాన్సిస్ కేథలిక్ చర్చి అధిపతి అయ్యారు. ఆ ఏడాది మార్చి 13న 266వ పోప్‌గా ఎన్నికయ్యారు. అమెరికా ఖండం నుంచి ఎన్నికైక తొలి పోప్‌గా ఈయనకంటూ ఓ గుర్తింపు ఉంది. పోప్ ఫ్రాన్సిస్ తరచూ సమకాలీన సామాజిక అంశాలపై వ్యాఖ్యలు చేస్తుండేవారు. వలసదారులు, శరణార్థుల పట్ల మానవత్వంతో మెలగాలని ప్రపంచ దేశాలకు పిలుపు ఇచ్చిన ఈయన.. అదాయ అసమానతలు, వాతావరణ మార్పులు, మరణ శిక్షలకు వ్యతిరేకంగా పోరాడారు కూడా. 2016లో రోమ్ బయట ఇతర మతానికి చెందిన శరణార్థుల పాదాలు కడగడం తీవ్ర చర్చనీయాంశమైంది. మొన్నటి అమెరికా అధ్యక్ష ఎన్నికల టైంలోనూ.. అటు ట్రంప్, ఇటు కమలా హారిస్ వైఖరిని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు కూడా. తాజాగా ఈస్టర్ సందర్భంగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పోప్‌ను కలుసుకున్నారు కూడా. గత కొంతకాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధపడ్డ పోప్ ఫ్రాన్సిస్.. కొన్నాళ్లపాటు ఆస్పత్రిలో చికిత్స కూడా పొందారు. వాటికన్ సిటీలోని కాసా శాంటా మార్టా నివాసంలో సోమవారం కన్నుమూసినట్లు తెలుస్తోంది. పోప్ మృతి పట్ల పలు దేశాల అధినేతలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## నకిలీ 500 నోట్లు వస్తున్నాయ్ జాగ్రత్త.. ఎలా గుర్తించాలో చెప్పిన హోంశాఖ

ఢిల్లీ: దేశంలోకి నకిలీ నోట్లు చలామణిలోకి వచ్చాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర హోం శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా రూ.500 నకిలీ నోట్లను పెద్ద సంఖ్యలో దుండగులు చలామణిలోకి తెచ్చారని తెలిపింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేయడం వల్ల నకిలీ నోట్లను గుర్తించడం కష్టంగా మారిందని పేర్కొంది. అయితే, నకిలీ నోట్లపై ఓ చిన్న తేడాను గుర్తించినట్లు వివరించింది. ప్రతీ నోటుపై విధిగా ఉండే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనే అక్షరాల్లో "RESERVE" పదంలో 'E' బదులు "A' పడినట్లు వెల్లడించింది. ఈ తేడాతో నకిలీ నోట్లను గుర్తించవచ్చని సూచించింది. ఈ సమాచారాన్ని డీఆర్ఐ, ఎఫ్ఐయూ, సీబీఐ, ఎన్ఐఏ, సెబీలతో కూడా పంచుకొంది. మీ చేతుల్లోకి వచ్చిన రూ.500 నోటును జాగ్రత్తగా పరిశీలించి చూశాకే అంగీకరించాలని కేంద్ర హోంశాఖ సూచించింది. ఇలాంటి నకిలీ నోట్లు అత్యంత ప్రమాదకరమని వెల్లడించింది. వీటి విషయంలో ఆర్థిక సంస్థలు, బ్యాంకులు, ఏజెన్సీలను అప్రమత్తంగా ఉంచినట్లు అధికారులు చెబుతున్నారు.

## అమెరికా, చైనాల మధ్య ముదురుతున్న ట్రేడ్ వార్

ఢిల్లీ: ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదురుతోంది. రెండు దేశాలు పోటాపోటీగా ఒకదానిపై మరొకటి టారిఫ్ లు విధించుకున్నాయి. ఈ నేపథ్యంలో తమ ప్రయోజనాలకు నష్టం కలిగించే విధంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోవద్దని చైనా ఇతర దేశాలను తీవ్రంగా హెచ్చరించింది. తమ హెచ్చరికలను పెడచెవిన పెట్టి ఒప్పందాలు కుదుర్చుకోవాలని చూస్తే ప్రతీకార చర్యలు తీసుకుంటామని చైనా స్పష్టం చేసింది. అమెరికాతో సుంకాలను తగ్గించుకోవడం లేదా మినహాయింపుల కోసం చర్చలు జరుపుతున్న దేశాలు, చైనాతో వాణిజ్యాన్ని తగ్గించుకునేలా అమెరికా (ట్రంప్ ప్రభుత్వం) ఒత్తిడి తెచ్చేందుకు సిద్ధమవుతోందన్న వార్తల నేపథ్యంలో చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. "చైనా ప్రయోజనాలకు నష్టం కలిగించేలా ఏ దేశం ఒప్పందం చేసుకున్నా దానిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తాం. అలాంటి పరిస్థితి తలెత్తితే, దానిని ఎప్పటికీ అంగీకరించబోమని, కచ్చితంగా ప్రతీకార చర్యలు తీసుకుంటామని" చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి స్పష్టం చేశారు. "స్వప్రయోజనాల కోసం ఇతరుల ప్రయోజనాలను దెబ్బతీయడం పులి చర్మాన్ని కోరుకోవడమే. అది చివరికి విఫలమవుతుంది, ఇతరులకు హాని చేస్తుంది" అని చైనా తన ప్రకటనలో పేర్కొంది. అమెరికా ఏకపక్షంగా, రక్షణాత్మక విధానాలతో వ్యవహరిస్తోందని, సుంకాలను దుర్వినియోగం చేస్తోందని చైనా ఆరోపించింది. తమ హక్కులు, ప్రయోజనాలను కాపాడుకునే సామర్థ్యం తమకుందని, అమెరికా చర్యలకు వ్యతిరేకంగా అన్ని దేశాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని చైనా తెలిపింది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనాతో వాణిజ్య చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే ఒక మంచి ఒప్పందం కుదురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే, ఈ చర్చల విషయాన్ని చైనా ధృవీకరించలేదు. తాము వాణిజ్య యుద్ధాన్ని చివరి వరకు కొనసాగిస్తామని చెబుతూనే, చర్చలకు సిద్ధమని సంకేతాలిచ్చింది. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఈ వాణిజ్య వివాదం ప్రపంచ ఆర్థిక మాంద్యానికి దారితీయవచ్చని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ కావాలనే ఎన్నికలకు దూరంగా ఉన్నాయి

హైదరాబాద్: హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని ఓడించేందుకు కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బీజేపీ కార్పొరేటర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అధికార, ప్రతిపక్ష పార్టీలు కావాలనే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నాయని అన్నారు. ఈ రెండు పార్టీలు మజ్లిస్ పార్టీకి అండగా నిలుస్తున్నాయని విమర్శించారు. మజ్లిస్ పార్టీకి మద్దతు ఇవ్వడానికి ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయలేదని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఓటు వేయడం ప్రజాస్వామ్యంలో హక్కు అని, కానీ కార్పొరేటర్లు ఓటు వేయకుండా బీఆర్ఎస్ అగ్రనేతలు బెదిరిస్తున్నారని ఆరోపించారు. మజ్లిస్ పార్టీ రజాకార్ల వారసుల పార్టీ అని ధ్వజమెత్తారు. మతతత్వ మజ్లిస్ పార్టీతో చేతులు కలిపిన కాంగ్రెస్, బీఆర్ఎస్ సెక్యులర్ పార్టీలు ఎలా అవుతాయని ప్రశ్నించారు. బీజేపీకి బలం లేకపోయినప్పటికీ హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచింది. దీంతో ఈ ఎన్నికలు ఆసక్తిగా మారాయి. బీజేపీ క్రాస్ ఓటింగ్‌పై ఆశలు పెట్టుకున్నదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లతో బీజేపీ ఎంపీలు సమావేశమైనట్లు సమాచారం.

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ లేఖ

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. రాష్ట్రంలో యువత హత్యలను నిరోధించేందుకు 'రోహిత్ వేముల' చట్టాన్ని తీసుకురావాలని ఆ లేఖలో కోరారు. రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న యువకులు అర్థాంతరంగా తమ జీవితాలను ముగించారని ఆ లేఖలో పేర్కొన్నారు. ఇలాంటి ఆత్మహత్యలను నివారించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో యువత హత్యలను ఆపేందుకు ఈ కొత్త చట్టాన్ని తీసుకురావాలని ఆయన సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రోహిత్ వేములతో పాటు లక్షలాది మంది ఎదుర్కొన్న వివక్షను ఇతరులు ఎదుర్కోకుండా ఉండేందుకు 'రోహిత్ వేముల' చట్టాన్ని తీసుకురావాలని సూచించారు. రాహుల్ గాంధీ రెండు రోజుల క్రితం కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు కూడా 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని లేఖ రాశారు.

## ఝార్ఖండ్ లో భారీ ఎన్ కౌంటర్.. పెద్ద సంఖ్యలో మావోలు మృతి

ఝార్ఖండ్: మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటివరకు చత్తీస్ గఢ్ లో వరుస ఎన్ కౌంటర్లు జరిగితే... తాజాగా ఇప్పుడు ఝార్ఖండ్‌కి సీన్ మారింది. ఝార్ఖండ్ లోని బొకారో జిల్లా లాల్పానియా ప్రాంతంలోని 'లుగు' కొండల్లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఉదయం నుంచి ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయి. సీఆర్పీఎఫ్ తో కలిసి రాష్ట్ర పోలీసులు నిర్వహించిన సంయుక్త ఆపరేషన్ లో ఎనిమిది మంది మావోయిస్టులు హతమయ్యారు. కాల్పులు ఇంకా కొనసాగుతున్నట్టు సమాచారం. ఎన్ కౌంటర్ జరిగిన ఘటనాస్థలి నుంచి ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, రైఫిల్స్ వంటి పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. చనిపోయిన మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్న బలగాలు వాటిని అక్కడి నుంచి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మావోయిస్టుల ఉనికి లేకుండా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గట్టి నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. మావోయిస్టులందరూ లొంగిపోవాలని... లేకపోతే ప్రాణాలతో మిగిలి ఉండరని కేంద్ర హోంమంత్రి అమిత్ షా హెచ్చరించిన సంగతి విదితమే. ఈ ఎన్ కౌంటర్ కు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## అణ్వాస్త్రాలకు బదులుగా చైనా హైడ్రోజన్ బాంబు.. పరీక్ష విజయవంతం

ఢిల్లీ: అణుబాంబు తీవ్ర విధ్వంసం సృష్టిస్తుంది. అంతేకాదు, ఆ తర్వాత కొన్ని దశాబ్దాలపాటు దాని దుష్ఫలితాలను ప్రజలు అనుభవించాల్సి ఉంటుంది. అయితే, అణుబాంబు అంతటి విధ్వంసం సృష్టిస్తూనే, రేడియేషన్ వంటి తదనంతర దుష్పరిణామాలు లేని ఓ సరికొత్త బాంబును చైనా అభివృద్ధి చేసింది. అదే హైడ్రోజన్ బాంబు. తాజాగా దీనిని విజయవంతంగా పరీక్షించింది. ఇప్పటికే ఇలాంటి బాంబులు అమెరికా, రష్యాల వద్దనునున్నాయి. తాజాగా ఆ జాబితాలో ఇప్పుడు చైనా చేరింది. హైడ్రోజన్ బాంబు 1000 డిగ్రీలకుపైగా వేడిని వెలువరిస్తూ కొన్ని సెకన్లపాటు అగ్నిగోళంలో మండుతుంది. దీంతో తీవ్రమైన విధ్వంసం జరుగుతుంది. ఆ వేడికి కొన్ని లోహాలు కూడా కరిగిపోతాయి. రక్షణ పరికరాలు, సామగ్రి దెబ్బతింటాయి. చైనా చేసిన ఈ ప్రయోగ వివరాలను 'సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్' పత్రిక ప్రచురించింది. చైనా షిప్ బిల్డింగ్ కార్పొరేషన్ పరిధిలోని '705 రిసెర్చ్ ఇనిస్టిట్యూట్' ఈ హైడ్రోజన్ బాంబు పరీక్షను నిర్వహించినట్టు పేర్కొంది. రెండు కిలోల మెగ్నీషియం హైడ్రైడ్ వినియోగించిన పేలుడు పరికరాన్ని నియంత్రిత పరిస్థితుల్లో క్షేత్రస్థాయిలో పరీక్షించినట్టు వెల్లడించింది. పేలుడు సమయంలో రెండు సెకన్ల పాటు 1000 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతతో కూడిన అగ్నిగోళం ఏర్పడిందని, అది సంప్రదాయ టీఎన్‌టీ (ట్రై నైట్రో టోలిన్) పేలుడు కంటే 15 రెట్లు ఎక్కువని వివరించింది. నిజానికి మెగ్నీషియం హైడ్రైడ్‌ను వివిధ రంగాల్లో శక్తి ఉత్పాదన కోసం వినియోగించేందుకు అభివృద్ధి చేశారు. ఈ పదార్థాన్ని వేడి చేసినప్పుడు హైడ్రోజన్‌ను విడుదల చేస్తుంది. దాన్ని ఇంధనంగా కూడా వినియోగిస్తారు.

## వంబేకాలనిలోని జై బాబు జై భీమ్ జై సంవిధాన్ సమావేశానికి



(నేటి శుభోదయ): మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో లక్ష్మీగూడ వాంబే కాలనీ చౌరస్తా సోమవారం నిర్వహించిన కార్యక్రనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నరు. చౌరస్థలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వాంబే కాలనీ చౌరస్తా నుంచి ర్యాలీగా బయలుదేరి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం విజయవంతం చేయాలనీ పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా,అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని,ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ ఎన్, ధనంజయ్ పార్టీ నాయకులు సుధాకర్ మధుకర్ సరికొండ వెంకటేష్, జీవన్ గౌడ్, బొల్లా వెంకటేష్,ఎం దత్తు, జైపాల్ గోపి, శ్రీనివాస్ చారి, సాయి భాష శ్రీనివాస్ శేఖర్ నాని సతీష్ కిషోర్ కిరణ్, ఉస్మాన్, భరత్ బాల నారాయణ, విజయ్, శరణమ్మ, లావణ్య రాధారెడ్డి, లక్ష్మారెడ్డి, అనిల్, అనిల్ ముదిరాజ్, జగదీష్,రవీందర్ ముదిరాజ్, రాజిరెడ్డి, నిరంజన్, సునీల్, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## సియం చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినోత్సవ వేడుకలు





విస్సన్నపేట : నేటిశుభోదయ(ప్రతినిధి కమలాకర్): ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలోని ఏ కొండూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి సతీమణి శ్రీమతి రోజా రాణి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినోత్సవ వేడుకలు ఏ.కొండూరు మండల పార్టీ అధ్యక్షులు రామచంద్రపురం గ్రామంలో గడ్డి కృష్ణారెడ్డి నివాసంలో ఘనముగా నిర్వహించడం జరిగినది. ముందుగా చంద్రబాబు నాయుడు 75 జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తూ మహిళలతో కృష్ణారెడ్డి సతీమణి రోజారాణి బారీ కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి 75 వ వసంతంలోకి అడుగుపెట్టిన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీవిత చరిత్ర గురించి,రాజకీయాలలో ఆయనకున్న అనుభవాన్ని ప్రస్తావిస్తూ బాబు అంటే అభివృధి అని రోజారాణి అన్నారు అనంతరం కేశినేని శివనాద్ (చిన్ని)చేతులు మీదుగా మహిళలకు గడ్డి కృష్ణారెడ్డి సతీమణి రోజారాణి చీరలు,బట్టలు పెద్ద సంఖ్యలో పంపిణీ చేసారు ఈకార్యక్రమములో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.



## గులాబీ జెండానే తెలంగాణకు బాసట..

**వరంగల్లు గడ్డమీద ఎగరాలి స్వాభిమాన బావుట.**

**చలో వరంగల్ లక్షలాదిగా తరలివెళదాం. కార్తీక్ రెడ్డిపిలుపు.**

**బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం పార్టీ కార్యకర్తలకు కార్తీక్ రెడ్డి పిలుపు.**



శంషాబాద్ ప్రతినిధి. (నేటి శుభోదయ): శంషాబాద్ కార్యకర్తల సమావేశంలో,... పట్లోళ్ల కార్తీక్ రెడ్డి. టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల నిర్దేశించి కార్తీక్ రెడ్డి పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ కార్యకర్తల సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరై ఈనెల అంటే ఏప్రిల్ 27వ తారీకు వరంగల్లో జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలాదిగా తరలి వెళ్లి సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఈ సందర్భంగా బిఆర్ఎస్ 25 సంవత్సరాల రజతోత్సవము సందర్భముగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ..కేసీఆర్



పాలనే బెస్ట్.. దశాబ్దంలో మారిన తెలంగాణలోని గ్రామాల రూపురేఖలు అని కొనియాడుతూ వాటి గురించి వివరంగా తెలియజేయడం జరిగినది. పదేండ్లపాటు పరుగులు పెట్టిన రాష్ట్ర ఆర్థిక రంగం జీఎస్డీపీ, తలసరి, జీఎస్టీ వసూళ్లలో గణనీయ వృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆర్థికం ఆగమాగం 16 నెలల కాలంలో తగ్గిన ప్రజల కొనుగోలు శక్తి?? రవాణా శాఖ ఆదాయం పడిపోవడమే నిదర్శనం అని అన్నారు. ఉమ్మడి పాలనలో దగాపడిన తెలంగాణ.. పదేండ్ల కేసీఆర్ హయాంలో ధనిక రాష్ట్రంగా విరాజిల్లిందని . ఆర్థిక, సామాజిక, సంక్షేమ రంగాల్లో కొత్త శిఖరాలను అధిరోహించింది. అయితే, ఏదో శాపం తగిలినట్టు కేవలం 16 నెలల్లోనే మారిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో సంక్షేమంతో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులూ తలకిందులయ్యాయి.??జీఎస్డీపీ, తలసరి ఆదాయంలో జీఎస్టీ వసూళ్లలో దేశానికే తలమానికంగా నిలిచిన ఒకప్పటి తెలంగాణ ఇప్పుడు వెలవెలబోతున్నది. చేతిలో పైసల్లేక ప్రజల కొనుగోలు శక్తి అథఃపాతాళానికి పడిపోయిందని అన్నారు. మొత్తంగా రాష్ట్ర ఆర్థికరంగం అతలాకుతలమయ్యింది. అందుకే, తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంతో పోల్చితే గత కేసీఆర్ పాలనే బాగున్నదని అన్నారు. ఈ కార్యకర్తల సమావేశానికి శంషాబాద్ మున్సిపల్, మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తాతకుంట్ల గ్రామ గ్రామాన సిబిఎన్ 75 వ జన్మదిన వేడుకలు





విస్సన్నపేట : (నేటిశుభోదయ(ప్రతినిధి కమలాకర్): తాతకుంట్ల ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఈరోజు సాయంత్రం 6 గంటలకు సీనియర్ నాయకులు డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు మరియు తాతకుంట్ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేడా రాజశేఖర్ ల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అలాగే తాతకుంట్ల పంచాయతీలోని గౌరవపాలెం గ్రామంలో మరియు తాతకుంట్ల హరిజనవాడ గ్రామంలో నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు భారీ కేకులు కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎన్.టి వెంకటేశ్వరరావు, వీరమాచినేని కృష్ణ ప్రసాద్,దమ్మలపాటి సాంబశివరావు, కోలేటి రంగారావు,పులపాక శ్రీనివాసరావు,పులపాక బాబు , కొండలరావు,పున్నమయ్య,రమేష్ తదితర కూటమి నాయకులు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు.



## చెనికల వారి నాగర్పమ్మ కొలుపుల్లో పాల్గొన్న దారపనేని

**నాగర్పమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన దారపనేని**



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి )పామూరు): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీలు చెనికల పెదమాల కొండయ్య, శ్రీమతి వెంగమ్మ దంపతుల కుమారుడు నాగరాజు, కోడలు శివ జ్యోతి కుటుంబ సభ్యులు ఘనంగా సోమవారం నాగర్పమ్మ కొలుపులు నిర్వహించారు. ఈ కొలుపుల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని నాగరపమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొలుపుల కార్యక్రమం నిర్వహిస్తున్న చెనికల పెదమాల కొండయ్య కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కొలుపుల కార్యక్రమంలో చెనికల చిన్న మాల కొండయ్య కుటుంబ సభ్యులు, చెనికల మాధవరావు కుటుంబ సభ్యులు, చెనికల నాగరాజు దంపతులు,డాక్టర్ నాగార్జున, రూప శ్రీ దంపతులు, మహేష్ బాబు దంపతులు, శివరామకృష్ణ దంపతులు, నూతలపాటి వెంకటేశ్వర్లు, రామ, లక్ష్మణ్, చేనికల శ్రీనివాసులు కుటుంబ సభ్యులు,రవి, సురేషు, రమేషు, మనోజు,మానం మల్లికార్జున రావు అండ్ బ్రదర్స్, మానం వెంగళరావు, చెనికల కొండయ్య (కర్ణం) దంపతులు, మేకన బోయిన వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు, డబ్బు కొట్టు కృష్ణయ్య కుటుంబ సభ్యులు, చెనికల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు, రవాణా చార్యులు కుటుంబ సభ్యులు, వెంకటయ్య కుటుంబ సభ్యులు, నాగయ్య కుటుంబ సభ్యులు, నాగినేని రమేష్ బాబు, గడిపూటి వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, శ్రీరాములు, మిరియం సుబ్బరాయుడు, గురువయ్య, యర సింగ్ రాయుడు, దారపనేని నరసింహారావు, నూతంగి నరసింహారావు అండ్ బ్రదర్స్, అద్దంకి వారి కుటుంబ సభ్యులు, ఇండ్ల చెరువు వారి కుటుంబ సభ్యులు, చెనికల వారి కుటుంబ సభ్యులు, మానం వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో కొలుపుల కార్యక్రమంలో పాల్గొన్నారు. కొలుపుల కార్యక్రమంలో విచ్చేసిన నాగర్పమ్మ భక్తులకు చెనికుల వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో ఘనంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## రావిగుంటపల్లి అంగన్వాడి కేంద్రంలో జరిగిన
## పోషణ్ పక్వాడ పక్షోత్సవం కార్యక్రమం

**పోషకాహారంలోని పోషకాల ప్రాముఖ్యతను**

**వివరించిన సెక్టార్ సూపర్వైజర్ ఎం వి ఎస్ పార్వతి**



(నేటి శుభోదయ ) ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి )పామూరు): సోమవారం పామూరు మండలం రావిగుంటపల్లి అంగన్వాడి కేంద్రం నందు" పోషణ పక్వాడా పక్షోత్సవం"లో భాగంగా 14వ రోజున ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం. వి. ఎస్. పార్వతి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడమైనది. పోషకాహార " లోగో"ను కేంద్రంలో ప్రదర్శించి గర్భిణులు, బాలింతలు, కిషోర్ బాలికలు , డ్వాక్రామహిళలకు సూపర్వైజర్ పార్వతి పోషకాహారంలోని పోషకాల ప్రాముఖ్యతను గురించి వివరించిరి. గర్భిణులు, కిషోర్ బాలికలు, బాలింతలు, పిల్లలు ఐరన్ లోపం వలన రక్తహీనతకు గురవుతున్నారని, తృణ ధాన్యాలు, బీన్స్, ఆకుకూరలు, పండ్లు, చేపలు ,మాంసం ,గుడ్లు ఎండిన పండ్లు, సి విటమిన్ కలిగిన నారింజ, టమాటా,స్ట్రాబెర్రీ మరియు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పోషక పదార్థాలు ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవడం ద్వారా నివారించవచ్చునన్నారు. గర్భవతి అయిన దగ్గర నుండి బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చు వరకు తీసుకునే పోషణ చాలా కీలకమన్నారు. ప్రీ స్కూల్ పిల్లలందరినీ అంగన్వాడికి పంపాలని, బాల్యవివాహాలు చేయవద్దని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని, బాలికల రక్షణ అంశాలపై అవగాహన కలిగించడం అయినది. అందరూ ఇంటి ఆవరణలో ఆకుకూరలు, కూరగాయలు, మునగ, బొప్పాయి, కరివేపాకు వంటి మొక్కలను పెంచాలన్నారు. ప్రీ స్కూలు పూర్తిచేసిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే జరిపి వారిని ప్రాథమిక పాఠశాలలో చేర్పించడ మైనది. తదుపరి పౌష్టికాహార ప్రాముఖ్యతపై గ్రామంలో ర్యాలీ నిర్వహించి, బంగారు బాల్యం పై ప్రతిజ్ఞ చేయించిరి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షేక్. నాగూర్ బి, వెటర్నరీ అసిస్టెంట్ షేక్. కరిష్మా, ఏఎన్ఎం షేక్ ఎన్. నజియా బేగం అంగన్వాడీ కార్యకర్తలు ఏ. మంజుల, ఫణికుమారి, రజియా బేగం, బసవమ్మ, లక్ష్మీ, లక్ష్మీ ప్రసన్న ,కళ్యాణి ,సునీత గ్రామంలోని గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు, డ్వాక్రా మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలకు 14 వారల పెండింగ్ బిల్లులు ఇవ్వాలి

**వేసవి అయినందున ఉపాధి కూలీలకు మజ్జిగ మంచినీరు అందించాలి**

**ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): ఉపాధి కూలీలకు 14 వారాల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం వై వి నారాయణ పని ప్రదేశంలో నిరసన, డిమాండ్ వ్యక్తం చేశారు. ఉపాధి కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి నిధులను వెంటనే మంజూరు చేయాలని చేయని యెడల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉపాధి కూలీలకు ఎర్రని ఎండలో చేతులు బొబ్బలెక్కే లా పనిచేస్తున్న రోజు వేతనం 300 రావడం లేదని, 300 చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వేసవిలో సమ్మర్ అలవెన్స్,మంచినీరు గడ్డపార నిధులు కేటాయించి మజ్జిగ ఇవ్వాలని ప్రథమ చికిత్స కిట్లు ఓ. ఆర్. ఎస్.ప్యాకెట్లు,ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.సీఐటీయు జిల్లా నాయకులు కె. మాల్యాద్రి మాట్లాడుతూఉపాధిలో అవినీతిని అరికట్టాలని సంవత్సరానికి 200 రోజులు పని దినాలు 600 వేతనం ఇవ్వాలని ఉపాధి పనులు అందరికీ చూపించాలని పై డిమాండ్ల సాధన కోసం ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సంఘం నాయకులు ఏపీ డి ఓ కి మరియు పామూరు ఏపీవో మాల్యాద్రి కి అందజేశారు .ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటేశ్వర్లు కే శంకర్ ఉపాధి కూలీలు పాల్గొన్నారు



## లాడ్జిలు, హెూటల్ లను ఆకస్మికంగా
## తనిఖీలు చేస్తున్న ప్రకాశం జిల్లా పోలీసులు

**లాడ్జిల్లో మరియు హెూటల్స్ అనుమానాస్పదంగా**

**అన్పిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.**

**ప్రతీ లాడ్జిలోను సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

**అసాంఘిక కార్యకలాపాలకు తావిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు**

**ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్**



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( ఒంగోలు): నేర నియంత్రణ,చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టడమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జి,డార్మిటరీస్, హెూటల్ లను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లాలోని లాడ్జీల్లో పోలీసులు ప్రతీ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, రాత్రి వేళల్లో లాడ్జిలులో బస చేసిన వ్యక్తుల వివారాలను పరిశీలించి, కొత్త వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాలపై ఆరా తీశారు. అదేవిధంగా రాత్రి వేళలో బస చేసిన ప్రయాణికులను తనిఖీ చేసి అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరించి, అనుమానాస్పద వ్యక్తులు యొక్క వేలిముద్రలను ఫింగర్ ప్రింట్స్ ఐడెంటిఫికేషన్ ద్వారా తనిఖీ చేయటం నేర నియంత్రణకు జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. లాడ్జీలలో బస చేసే వ్యక్తుల నుంచి ఆధార్ కార్డులు, ఇతర వివరాల కోసం సరైన రిజిస్టర్ నిర్వహించాలని నిర్వహకులకు సూచించారు. చట్ట విరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వరాదని, లాడ్జి పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. అనుమానాస్పద వ్యక్తులు లాడ్జిల్లో బస చేసిన సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.డార్మిటరీస్, హెూటల్, లాడ్జిల్లో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావిచ్చినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.







## ఇలలోకి దిగివచ్చిన కలియుగ వైకుంఠం

**ఏడుకొండల వాడిని భక్తుల దరి చేర్చిన పెంద్యాల వారు**

**దేదీప్యమానంగా వెలుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం**

**ప్రతి శనివారం భక్తులకు అన్నప్రసాదం అందిస్తున్న ఆలయ నిర్వహకులు**



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు/ ఉదయగిరి): కలియుగ వైకుంఠం తిరుమల ఏడుకొండల స్వామిని భక్తుల చెంతకు చేర్చిన శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పెంద్యాల సూర్యనారాయణ. పామూరు వరికుంటపాడు మండలాల్లో ఎక్కడా లేనివిధంగా సువిశాలమైన ప్రాంగణంలో జాతీయ రహదారికి అనుకొని వరికుంటపాడు మండలం వరికుంటపాడు దగ్గర (వైకుంటపురం) లో నిర్మించిన శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం భక్తుల పాలిట కొంగుబంగారంగా, ఆపదల నుంచి కాపాడే ఆపదమొక్కులవాడిగా దేదీప్యమానంగా పూజలు అందుకుంటున్నాడు. వరికుంటపాడు మండలమే కాకుండా కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న పామూరు నుంచి నిత్యం వందలాదిమంది భక్తులు, ముఖ్యంగా శనివారం భారీగా శ్రీనివాసుని భక్తులు ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, స్వామివారి తీర్థప్రసాదాలు, ఆలయ నిర్వాహకులు అందించే అన్న ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు. ఎంతోమంది భక్తులు అన్న ప్రసాదానికి విరాళాలు అందిస్తూ స్వామివారి దీవెనలు పొందుతున్నారు. ప్రతి శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అనంతరం మధ్యాహ్నం భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం షెడ్లను ఏర్పాటు చేశారు, మినరల్ వాటర్ సౌకర్యం కూడా దాతల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి శనివారం పెరుగుతున్న భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడుతున్నది. భక్తులకు అన్ని సౌకర్యాలు ఉండడం, జాతీయ రహదారి ఆనుకొని ఉండడంతో వాహన సౌకర్యం మెండుగా ఉండడంతో భక్తులు విరివిగా ఆలయానికి వచ్చి స్వామిని దర్శించుకుంటున్నారు. దేవస్థాన వ్యవస్థాపక అధ్యక్షులు పెంద్యాల సూర్యనారాయణ ప్రతిరోజు ప్రతివారం భక్తులను కలిసి ఆలయ ప్రాంగణంలో సౌకర్యాలు ఎలా ఉన్నవి, భక్తులకు ఇంకేం అవసరం ఉంది అని వాకబు చేస్తూ భక్తుల మన్ననలు పొందుతున్నారు. ఈ ప్రాంతంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించి భక్తులకు స్వామి దర్శనం కల్పించిన పెంద్యాల వారిని అభినందించకుండా ఉండలేము. భవిష్యత్తులో ఈ ఆలయం మరో తిరుమలగా అభివృద్ధి చెందుతుందని భక్తులు వ్యాఖ్యానిస్తున్నారు











## ప్రమాద భరితంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ను
## విద్యుత్ ప్రమాదాలు జరగకుండా
## ఎత్తులో ఏర్పాటు చేయాలని స్థానికుల డిమాండ్



గండిపేట ప్రతినిధి. (నేటి శుభోదయ): మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని క్వార్టర్స్ వద్ద ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు ఎర్తింగ్ సరిగా లేనందువలన పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజానీకానికి చిన్న పాటి కరెంట్ షార్ట్ లు కొట్టడం జరిగినదనీ, ఈ మధ్య కాలంలోని వర్షం వల్ల ఇట్టి తీవ్రత ఎక్కువగా ఉండటంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున సంబంధిత విద్యుత్ శక్తి అసిస్టెంట్ ఇంజనీర్ నీ కలసి విషయాన్నీ తెలియ పరుస్తూ వ్రాత పూర్వక వినతి పత్రం అందజేయాగ అట్టి అధికారి సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరగా సమస్య పరిష్కారం చేయిస్తానని నమ్మబలికాడు, అధికారిని కలసిన వారిలో భాను చందర్, కోడిచెర్ల దేవేందర్, ముత్తంగి లక్ష్మయ్య, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, బుద్దోలు బాబు, బిట్లుగా రాజు, సుమనళిని, ముత్యాలు తదితరులు కలరు.

# బెడ్రూంలో పడి వ్యక్తి తలపగిలి మృతి చెందిన పోలీస్ స్టేషన్లో ఆలస్యంగా వెలుగు చూసింది

## మృతుడు రాజస్థాన్ ప్రాంతానికి చెందిన మనోజ్ గా గుర్తింపు.



రాజేంద్రనగర్ ప్రతినిధి. (నేటి శుభోదయ): తాగిన మైకంలో ప్రమాదవశాత్తు బెడ్రూంలో జారిపడి రాజస్థాన్ ప్రాంతానికి చెందిన వ్యక్తి తల పగిలి అక్కడికక్కడే మృతి చెందినా సంఘటన మైలార్దేవపల్లి పిఎస్ పరిధిలోని ఆదివారం సాయంత్రం ఆలస్యంగా వెలుగు చూసింది. అప్పటికే గత నాలుగు రోజుల క్రితం బాధితుడు మృతి చెందడంతో ఇంటి నుంచి భయంకరమైన దుర్వాసన రావడంతో అదే ఇంట్లో కిరాయి కుంటున్న వారు దుర్వాసనను భరించలేక మనోజ్ ఉంటున్న ఇంటి తలుపులు పగలగొట్టి చూడగా బెడ్రూంలో లోపట నుంచి గడి పెట్టుకొని ప్రమాదవశాత్తు బాధితుడు మృత్యుంజగా తలపగిలి రక్తం బెడ్ రూమ్ నుంచి హాల్లోకి పారింది. బాధితులు మృతి చెంది నాలుగు రోజులు కావడంతో స్థానికంగా తీవ్ర దుర్వాసన వెలువడింది.దుర్గా కన్వెన్షన్ ఎదురుగా ఉన్న రమేష్ (అడ్వకేట ఇంటిలో రెండవ అతస్తు లో అద్దెకు ఉంటున్నాం మనోజ్ కుమార్ పరీక్ తండ్రి బన్సీలాల్ వయసు వయసు 47 సంవత్సరములు నివాసము వినాయక నగర్ రాజస్థాన్ బ్రతుకు దెరువు నిమిత్తం హైదరాబాదు వచ్చి మైలార్దేపల్లి నందు భార్య పిల్లలతో గత ఆరు నెలల నుంచి అద్దెకు ఉంటున్నాడు. వారి భార్య పిల్లలు వేసవి సెలవుల్లో రాజస్థాన్ వెళ్ళగా ఇతను ఒక్కడే ఇంట్లో ఉన్నాడు. ఇంటి ఓనరు ఏదో దుర్వాసన వస్తుందని ఈరోజు చూడగా ఆ పోర్షన్లో దుర్వాసన వచ్చుచున్నది అని గమనించి పోలీసు వారికి తెలుపగా పోలీసు వారు క్లూస్ టీమ్స్ సహాయంతో డోర్ ని పగలగొట్టి చూడగా మనోజ్ పక్క డోర్ నుంచి లోపలికి వెళ్లి ఇంట్లో గొల్లం పెట్టుకుని మాస్టర్ బెడ్రూంలో మద్యం మత్తులో కాలుజారి బాత్రూం గ్రానైట్ కడప పై తలపడి రక్తగాయమై అక్కడికక్కడే పడి చనిపోయినట్లు కనిపించాడు. భార్యా పిల్లలతో మూడు రోజుల క్రితం ఫోన్లో మాట్లాడిన మనోజ్ మూడు రోజుల నుంచి మాట్లాడలేదని తెలిపినారు. బంధువులకు మరియు భార్యా పిల్లలకు సమాచారం ఇవ్వగా వారి భావ అయిన చంద్రశేఖర్ జోషి అత్తాపూర్ నివాసి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# హైదరాబాద్ లోని డోనట్స్ అభిమానులకు శుభవార్త

## శరత్ సిటీలో 'మ్యాడ్ ఓవర్ డోనట్స్' ప్రారంభం






హైదరాబాద్ /శేర్లింగంపల్లి(నేటి శుభోదయ): హైదరాబాద్ నగరవాసులు ఇక పూర్తిగా కొత్త స్థాయి ఆనందాన్ని అనుభవించవచ్చు.మ్యాడ్ ఓవర్ డోనట్స్ శరత్ సిటీ మాల్లో సరికొత్త ఫ్లాగ్షిప్ స్టోర్తో తన తాజా విస్తరణను ప్రకటించింది.100 శాతం గుడ్లు లేని (ఎగ్ లెస్) డోనట్స్ మరియు ఉత్సాహభరితమైన,ఆహ్లాదకరమైన వాతావరణానికి ప్రసిద్ధి చెందిన ఎంఓడీ ముత్యాల నగరానికి తన 'సర్కిల్ ఆఫ్ హ్యాపీనెస్'ను తీసుకువచ్చింది. మ్యాడ్ ఓవర్ డోనట్స్ (ఎంఓడీ) అనేది భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన డోనట్ బ్రాండ్లలో ఒకటి.ఇది చేతితో తయారు చేసిన,100శాంతం గుడ్లు లేని (ఎగ్ లెస్) డోనట్స్కు ప్రసిద్ధి చెందింది.డోనట్స్ అనేది పెద్దది లేదా చిన్నది అనే తేడా లేకుండా ప్రతీ వేడుకకు ఒక అద్భుతమైన ట్రీట్గా మారింది.పుట్టినరోజులు, బ్రేక్అప్ల నుండి పేడే, ప్రమోషన్ల వరకు ఎంఓడీ బబుల్ టీలు, బ్రౌనీలు, బైట్స్ మరియు మరిన్నింటితో పాటు దేశవ్యాప్తంగా 24 రకాల డోనట్స్తో ఆనందాన్ని వ్యాపింపజేస్తోంది. మీరు రిజల్ట్స్ రోజున ఉత్సాహంగా ఉన్నా, ఆ జీతం క్రెడిట్ కావడాన్ని వేడుక చేసుకుంటున్నా, సినిమా తర్వాత హ్యాంగ్అవుట్ను ప్లాన్ చేస్తున్నా,లేదా స్నేహితులతో సమావేశమైనా - రోజువారీ క్షణాలను కొంచెం ప్రత్యేకంగా మార్చడానికి మీ కొత్త గమ్యస్థానం ఎంఓడీ. "హైదరాబాద్కు గొప్ప ఆహారం,ఉత్సాహభరిత రుచుల పట్ల ఉన్న ప్రేమ ఎంఓడీకి సరైన ప్రదేశంగా మారింది. ఈ డైనమిక్ నగరానికి మా చేతితో తయారు చేసిన విందులను తీసుకురావడానికి మేం సంతోషిస్తున్నాం. నిరంత రం పెరుగుతున్న సర్కిల్ ఆఫ్ హ్యాపీనెస్ లో చేరడానికి హైదరాబాదీలను స్వాగతించడానికి ఎదురుచూస్తు న్నాం" అని మ్యాడ్ ఓవర్ డోనట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈఓ తారక్ భట్టాచార్య అన్నారు. విచిత్రమైన వైబ్లు, మరెంతో వినోదంతో ఎంఓడీ ఇప్పుడు హైదరాబాద్కు ఇష్టమైన హ్యాంగ్అవుట్ స్పాట్గా మారడానికి సిద్ధంగా ఉంది. కాబట్టి, మీ గ్యాంగ్ తో కలిసి శరత్ సిటీ మాల్లో ఎంఓడీకి రండి - ఎందుకంటే డోనట్స్తో ఆనందం మెరుగ్గా ఉంటుంది. స్టోర్ లొకేషన్: మ్యాడ్ ఓవర్ డోనట్స్,శరత్ సిటీ మాల్, హైదరాబాద్






# జూన్ 2 నాటికి భూభారతి పైలట్ మండలాల్లో భూ సమస్యల పరిష్కారం

## వచ్చేనెల నుంచి గ్రామపరిపాలనా అధికారులు

## రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, నల్గొండ, రంగారెడ్డి,(నేటి శుభోదయ): భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలోని భూ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.భూభారతి పేదలు, బడుగు, బలహీన వర్గాలు, రైతులకు, భూములున్న



ఆసాముల కోసం తీసుకొచ్చిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి- 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం నల్గొండ జిల్లా చందంపేట మండలం, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ నెలాఖరునాటికి ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు. వచ్చే నెల 1 నుంచి గ్రామపరినపాలనాధికారుల నియామక చర్యలు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. జూన్ 2 నుండి ఈ



పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు. మే 1 నుండి అన్ని జిల్లాలలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోనున్నామని, అత్యంత వెనుకబడిన చందంపేట మండలాన్ని కూడా పైలెట్ మండలంగా తీసుకునే విషయమై ఆలోచిస్తామని తెలిపారు. జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యల పై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రైతుల భూముల సర్వే కోసం 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించనున్నామని, ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి చొప్పున 10695 మందిని వచ్చే నెల మొదటివారం నుండి పంపించ నున్నామని ఆయన వెల్లడించారు. ప్రతి మనిషికి ఆధార్ లాగే భూదార్ కార్డు ను ఇచ్చి ఖాతా నెంబర్ ను ఇవ్వనున్నమన్నారు. గతంలో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. సాదా బైనామాలకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదని,భూ భారతిలో దీనిని పరిష్కరించ నున్నామని, తొమ్మిది లక్షల 26 వేల సాదా బైనామా దరఖాస్తు లున్నాయని ,వాటిలో న్యాయమైన వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి పేద వాడి కన్నీళ్లు తుడిచేందుకు తీసుకువచ్చిన చట్టం భూ భారతి చట్టం అని, ఈ చట్టాన్ని అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని, చట్టాన్ని బాగా అమలు చేసి ప్రజలకు ఉపయోగపడే చుట్టంగా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతంలో పట్టాలిచ్చిన డి- లిమిటేషన్ ఫారెస్ట్ భూములను పరిశీలించి, ఎవరికి ఎంత భూమి ఉందో నిజంగా సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇస్తామని



తెలిపారు. పునరావాసకాలనీల ఏర్పాటు సందర్భంగా, ఒక చోట నుండి మరోచోటికి రైతులు వెళ్లిన సందర్భంలో రైతులకు ఇచ్చిన భూముల డీ లిమిటేషన్ విషయంలో ఇప్పటివరకు ఇబ్బందులు పడ్డారని, అలాగే డీ నోటిఫికేషన్ భూముల విషయంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ధరణి సమయంలో ప్రభుత్వం వద్దకు



ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, వీటన్నిటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతి లో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. తమది సమస్యలను పరిష్కరించే ప్రభుత్వమని చేతల ద్వారా నిరూపిస్తున్నామని మంత్రి వెల్లడించారు. సమావేశంలో శాసనసభ్యులు బాలునాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు ప్రసంగించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ,దేవరకొండ అదనపు ఎస్ పి మౌనిక, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# జూకల్ మరియు అలికోల్ తండా గ్రామం లో గడ్డం శేఖర్ యాదవ్ శంషాబాద్ మండలం అధ్యక్షుడు ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు నరేందర్ తో కలసి నిర్వహించారు



శంషాబాద్ ప్రతినిధి. (నేటి శుభోదయ): రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర ద్వారా దేశ ప్రజల్లో సమానత్వం, సౌభ్రతుత్వం పట్ల పాదయాత్ర చేసి దేశ ప్రజలను చైతన్యవంతం చేశారని గడిచిన 11 ఏళ్లుగా రాజ్యాంగాన్ని రాజ్యంగా విలువలని కాలగర్భంలో కలిపేసే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ మండిపడ్డారు. జనవరిలో పార్లమెంట్ వేదికగా కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై చేసిన ప్రసంగం పై దేశవ్యాప్తంగా ప్రశ్నించాల్సిన అవసరం ఆవశ్యకత ఉందని అన్నారు. రాజ్యంగా విలువలని గౌరవించే విధంగా రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకున్నదని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటే మన దేశంలో మతకల్లోలాలు సృష్టించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం పట్ల దేశ నలుమూలల నుంచి సమాధానం చెప్పాల్సిన బాధ్యత మనపై ఉందని పేర్కొన్నారు.జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మన దేశ భవిష్యత్ కోసం మన నినాదమని అన్నారు. మండల స్థాయి, గ్రామ స్థాయి, మున్సిపల్ , డివిజన్ లలో



మనమంతా ఒక్కటే రాజ్యాంగం మన హక్కుల పరిరక్షణకు కొరకు నిలువుటద్దమని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ నెలలో పాదయాత్ర ద్వారా గ్రామ గ్రామాన పర్యటిస్తూ రాజ్యంగా విలువలని కాపాడేలా ప్రజలను మరింత చైతన్యవంతులని చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా నాయకులను, మండల నాయకులకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ మహాత్మా గాంధీ గారు అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షులు లై 100 సంవత్సరాలు పూర్తయింది ఈ సంవత్సరం., 1925వ సంవత్సరంలో బెల్గాం అనే పట్టణంలో ఏసీసీ సెషన్ లో మహాత్మ గాంధీ గారు ఏఐసీసీ అధ్యక్షులుగా ఎన్నోకోబడి 100 సం.లు పూర్తి అయిన సందర్భంగా మహాత్మ గాంధీ ఎఐసిసి అధ్యక్షులుగా 100 సంవత్సరాల వార్షికోత్సవం జరుపుకుంటూ బాపు గారిని స్మరించుకుంటునము అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అమిత్ షా, భారతీయ జనతా పార్టీ హేళన చేస్తూ అవమణించింది, కాబట్టి వారిని బుద్ధి చెప్పి విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని కొనియడుతున్నము అన్నారు. జై సంవిధాన్ అభియాన్



: భారత రాజ్యాంగం అమలుపరుచుకొని 75 సంవత్సరాలు పూర్తి అయింది కాబట్టి రాజ్యాంగాన్ని గుర్తు చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు సంజయ్ యాదవ్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జుకల్ సర్పంచ్ నర్సమ్మ, మండలం కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోటేష్ గౌడ్, బంగారం కుమార్, ఎంపీటీసీ తొంట అశోక్, ప్రభాకర్ యాదవ్, ఎస్టి సెల్ మండల్ అధ్యక్షులు గణేష్ నాయక్, ఉపాధ్యక్షులు రవీందర్ నాయక్, ఉపసర్పంచ్ మల్లారెడ్డి, సత్యానంద్, గౌస్ భాయ్, శ్రీకాంత్ యాదవ్, ప్రభాకర్, శ్రీకాంత్, పాండు నాయక్, హైమద్, మనోజ్, రాఖి పాండు శ్రీనాథ్ సంజు జగదీష్ యాదవ్, వినోద్, చింటూ, అభిషేక్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ, నాయకులు మండల ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి కల్పన కోసం మూడంచెల వ్యూహం అమలు

## - డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

100కు పైగా కంపెనీలలో 5 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించేలా మెగా జాబ్ మేళా నిర్వహణ

త్వరలో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల కల్పనకు కసరత్తు

9 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి ప్రోత్సాహం

యువత మత్తు పదార్థాలు, సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండాలి

మధిర పట్టణం రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం



ఖమ్మం, మధిర, (నేటి శుభోదయ): కోరి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పన కోసం ప్రజా ప్రభుత్వం మూడంచెల వ్యూహం అమలు చేస్తుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. 5 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ లో సోమవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఉద్యోగ మేళాలో 100కు పైగా కంపెనీలు పాల్గొని, 5 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీ ప్రతినిధులు ముందుకు వచ్చారని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువత అనేక ఆశలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని, కోరి



తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా పాలకులు యువతను నిర్లక్ష్యం చేశారని, యువతకు ఉపాధి అవకాశాలు చూపించడంలో వైఫల్యం చెందారని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మూడంచెల వ్యూహం అమలు చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగా మొదట పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రక్షాళన చేసి జాబ్ కేలండర్ విడుదల చేసామని, మొదటి దశలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 56 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, త్వరలోనే మరో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని అన్నారు. రెండవ దశలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న గ్లోబలైజేషన్ లో భాగంగా వస్తున్న మార్పులను అలవర్చుకొని బహుళ జాతుల సంస్థలకు రాష్ట్రంలో అవసరమైన వనరులు కల్పించి భారీ ఎత్తున పెట్టుబడులు, వీటి ద్వారా యువతకు లక్షల్లో ఉద్యోగ అవకాశాలు సాధిస్తున్నామని అన్నారు. మూడవ దశలో ఉపాధిని ప్రోత్సహించేందుకు 9 వేల కోట్ల పెట్టుబడితో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యువతకు రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నామని, స్వయం ఉపాధి కోసం ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా భారీగా నిధులు కేటాయించామని అన్నారు. చదువు పూర్తి చేసుకున్న వారు ఖాళీగా ఉండకుండా, సొంత ఆదాయంతో ముందడుగు వేసేందుకు జాబ్ మేళాలు ఉపయోగపడతాయని, ఇక్కడ ఉద్యోగం పొందిన వారు ఇక్కడితోనే ఆగిపోకుండా ఇది మొదటి మెట్టుగా భావించి వచ్చిన జీతంతో వారి జీవితంలో పెట్టుకున్న గొప్ప లక్ష్యాలను సాధించాలని సూచించారు. నేడు మధిర పట్టణంలో నిర్వహించే జాబ్ మేళా ద్వారా ఒకే రోజు 5 వేల మందికి ఉపాధి లభిస్తుందని వివరించారు. యువత రాష్ట్రానికి గొప్ప వనరు అని, రాష్ట్ర జిడిపి పెరుగుదలకు, కుటుంబ బాగు కోసం, సమాజానికి పెద్ద ఎత్తున యువత ఉపయోగపడాలని



ఆయన ఆకాంక్షించారు. ఖాళీగా ఉండే యువత సంఘ విద్రోహ శక్తులకు, మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని, చివరి వయసులో తల్లిదండ్రులను బాధపడకుండా చూసుకోవాలని, యువత సన్మార్గంలో నడిచేందుకు జాబ్ మేళాలు ఉపయోగపడతాయని అన్నారు. రాష్ట్రంలోని యువతకు అవసరమైన స్కిల్ అందించేందుకు ప్రభుత్వం



రాష్ట్ర వ్యాప్తంగా 65 ఐటిఐ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా అప్ గ్రేడ్ చేసిందని అన్నారు. నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే ఆలోచనతో 60 యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణానికి ఒకేసారి 11 వేల 600 కోట్ల నిధులను కేటాయించిందని, ఈ పాఠశాలల ద్వారా నాలుగో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అప్ గ్రేడ్ చేసి అన్ని వసతులు కల్పిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జీవితంలో విజయం సాధించేందుకు మనపై నమ్మకం ఉండడం చాలా ముఖ్యమని, చిన్న ఉద్యోగమైన మనం చేరితే మనలో విశ్వాసం పెరుగుతుందని, ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇది తోడ్పాటు అందిస్తుందని అన్నారు. యువతకు వచ్చిన అవకాశాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని, జాబ్ మేళాలో వచ్చిన ఉద్యోగాల్లో ఎటువంటి సమస్య వచ్చినా అవసరమైన సహకారం జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని అన్నారు. మెగా జాబ్ మేళా నిర్వహణలో సహకరించిన డిప్యూటీ సీఎంకు ఇంచార్జి కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మెగా ఉద్యోగ మేళాలో సింగరేణి జనరల్ మేనేజర్ సాలీం రాజు, వివిధ కంపెనీల ప్రతినిధులు, యువత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ కార్యాలయ కౌన్సిల్ హాల్ నందు పథకాలపై సమీక్ష




గండిపేట ప్రతినిధి. (నేటి శుభోదయ): బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని యందు ఇందిరమ్మ ఇండ్లు మరియు రాజీవ్ యువవికాసం పథకం లో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గెజిటెడ్ అధికారుల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల జాబితా వెరిఫికేషన్ మరియు వార్డు అధికారుల



ద్వారా రాజీవ్ యువవికాసం దరఖాస్తుల వెరిఫికేషన్ చేయుటకు లికమీషనర్ బి. శరత్ చంద్ర ఆధ్వర్యంలో అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని కమిషనర్ నిర్వహించారు. గెజిటెడ్ ఆఫీసర్ లకు మరియు వార్డ్ ఆఫీసర్ లకు కార్యాలయ ఉత్తర్వులు జారీచేసి ప్రభుత్వ మార్గదర్శకాలు వివరించారు, నియమనిబంధనల ప్రకారం లబ్దిదారుల జాబితాలు వెరిఫికేషన్ చేసి అర్హత ఉన్న వారిని గుర్తించాలని ఆదేశాలు. ఆయన జారీ చేశారు. త్వరలోనే లబ్ధిదారుల వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి లిస్ట్ ను అందజేస్తామని కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. మందుతాధికారులు ఎక్కడ ఔకత్వకలకు తావు లేకుండా సమగ్ర విచారణ జరిపి నిజమైన హల్లులను ఎంపిక చేయాలని ఆయన సూచించారు. ఇట్టి సమావేశంలో మేనేజర్ ఈ. మంజులత, డిప్యూటీ ఈఈ జి . యాదయ్య, ఆర్ఓ కే . శివకుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.వి . రాజ్ కుమార్,వివిధ సెక్షన్ ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ చలో వరంగల్ గోడ రాతలపై కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారిపై చర్య తీసుకోవాలంటూ సైబర్ క్రైమ్ లో టిఆర్ఎస్ నేతల ఫిర్యాదు





## ఇన్ఫోసిస్ క్యాంపస్ సందర్శన



ఖమ్మం,**(నేటి శుభోదయ):** ఖమ్మం రూరల్ మండలం లోని ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాల కు చెందిన తృతీయ సంవత్సర బి. టెక్ విద్యార్థినులు టాస్క్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ప్రముఖ బహుళజాతి సంస్థ అయిన ఇన్ఫోసిస్ ఎస్ ఈ జెడ్ క్యాంపస్ ను సందర్శించారని కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ బాబు మాట్లాడుతూ 44 మంది





విద్యార్థినులకు సంస్థ ప్రతినిధులు మానస, సిమ్రాన్ లు పరిశ్రమ, తాజా సాంకేతిక పురోగతిపై విలువైన అంతర్దృష్టులను అందించడంతోపాటు ఈ రంగంలో నిపుణులుగా విజయవంతం కావడానికి



అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానాన్ని అర్థం చేసుకోవడంలో వారికి ఒక సుసంపన్నమైన అనుభవాన్ని అందించడం జరిగింది. కమ్యూనికేషన్ స్కిల్, థింకింగ్ అవుట్ ఆఫ్ ది బాక్స్, కొత్త టెక్నాలజీలను స్వీకరించడానికి, ఆలోచనలను పంచుకోవడం ద్వారా టీమ్‌లలో పని చేయడానికి సుముఖత గురించి కూడా తెలిపారని, విద్యార్థులు తమ సందేహాలను ముందుకు తెచ్చేందుకు పరిశ్రమ ఎలా పనిచేస్తుందనే సమాచారాన్ని పొందేందుకు అవకాశం కల్పించారు. సెషన్‌లు ఇన్ఫర్మేటివ్‌గా వినోదాత్మకంగా ఉన్నాయని విద్యార్థులు పరిశ్రమ ఎలా పనిచేస్తుందనే దాని గురించి చాలా విషయాలు తెలియజేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని మా కళాశాల విద్యార్థినులకు కల్పించిన టాస్క్ మేనేజర్



దినేష్ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ సందర్శన సమయంలో, మా విద్యార్థులు పరిశ్రమ నిపుణులతో సంభాషించడానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో తాజా పరిణామాల గురించి తెలుసుకునే అవకాశాన్ని పొందారు. క్లాస్‌రూమ్‌లో నేర్చుకున్న కాన్సెప్ట్‌లు వాస్తవ ప్రపంచ నేపథ్యంలో ఎలా అన్వయించబడుతున్నాయో ప్రత్యక్షంగా గమనించగలిగారని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల కు చెందిన అధ్యాపక బృందం మన్మోహన్ తివారి, జి హేమ ప్రతిమ,వై.వి.రాణి లు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దుమ్ముగూడెం, ఏప్రిల్ 21,( నేటి శుభోదయ): దుమ్ముగూడెం మండలంలో తాహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం



వెంకట్రావు. మండలంలోని 46 కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మండల అధికారులు మరియు మండల నాయకులు సమన్వయం తో లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

# భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం, ఏప్రిల్ 21,( నేటి శుభోదయ): భూగర్భ జలాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో భూగర్భ జలాల పరిరక్షణ పై భూగర్భ జలాల పరిరక్షణ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గృహాలు, పరిశ్రమలు మరియు వ్యవసాయ క్షేత్రాల్లో ఇంకుడు గుంతలు మరియు ఫామ్ పౌండ్ లు విస్తృతంగా నిర్మాణాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డ్రిప్ ఇరిగేషన్ ద్వారా 50 శాతం సబ్సిడీ వస్తుందని



రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో మరియు పట్టణాలలో నీరు ఎక్కడ నిలబడుతుందో, ఇంకుడు గుంతలు ఎక్కడ నిర్మించాలి అనేది గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని



ఇంకుడు గుంతల నిర్మాణా ల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో లోని ప్రతి గృహంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఇంకుడు గుంతలు ఉచితంగా ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తామని కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటీలు పరిధిలో ఇంకుడు గుంతలు త్రవ్వినవారికి ఉచితంగా సిమెంట్ రింగ్ లు మరియు కవర్ షీట్ ను అందిస్తామని ఆయన తెలిపారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో చేపట్టిన వారికి అధికారులు సన్మానం చేయాలని సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణం సరైన రీతిలో చేపట్టాలని నీరు ఇంకుడు గుంతలోకి వెళ్ళు విధంగా నిర్మాణాలు ఉండాలని ఆయన అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు వసతి గృహాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు ఈ వేసవిలో చెరువుల్లో నీటి నిల్వలు తక్కువగా ఉంటాయని వాటిలో పూడిక తీయు విధంగా చర్యలు చేపట్టాలన్నారు. చెరువుల్లోని పూడిక తీసిన మట్టిని రైతుల వ్యవసాయ పొలం కి ఉపయోగపడు చర్యలు చేపట్టాలని, ఆ వివరాలను రిజిస్టర్లు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని దమ్మపేట, జూలూరుపాడు, చంద్రుగొండ, సుజాతనగర్, చుంచుపల్లి మండలాల్లో 16 గ్రామాలలో భూగర్భ జలాలు తక్కువగా ఉన్నాయని, అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పెద్ద ఎత్తున ఇంకుడు గుంతలు ఫామ్ పాండ్ నిర్మాణాలు చేపట్టే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వారంలో ఒకరోజు ఇంకుడు గుంతల తవ్వకానికి కేటాయించాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థాలు ద్వారా నీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో కమర్షియల్ ప్రదేశాలలో ఇంకుడు గుంతల నిర్మాణానికి తగిన ప్రదేశాలు గుర్తించాలన్నారు. నీటి వృధా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు ఒకటే మార్గమని ఇంకుడు గుంతలు త్రవ్వటం విస్తృతంగా చెట్లు నాటడం ద్వారానే భూగర్భ జలాలను పెంపొందించవచ్చును కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు మరియు ప్రజలు అందరూ భూగర్భ జలాలను పెంపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణాలను జల్ సంచెయ్ జన్ భాగి దారి లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో భూగర్భ జల శాఖ ఏడి రమేష్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పబ్లిక్ హెల్త్ శాఖ ఈఈ రంజిత్, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, అడిషనల్ డిఆర్డిఏరవిమరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో ఆర్యవైశ్యుల సన్నాహక సమావేశం చాలా గొప్పగా జరిగింది



మణికొండ ప్రతినిధి. (నేటి శుభోదయ): మణికొండలో ఆర్యవైశ్యుల సన్నాహక సమావేశం చాలా గొప్పగా నిర్వహించారు. సాయంత్రం జరిగినటువంటి ఆర్యవైశ్యుల సన్నాహక సమావేశం చాలా గొప్పగా నిర్వహించారు.. అందులో తీసుకున్న నిర్ణయాలు ముఖ్యంగా క్రింద వివరించడం జరిగింది.మొదటిది మణికొండ లో నివసిస్తూ గత 40 సంవత్సరాల నుంచి వాసవి అమ్మవారి గుడి కట్టాలని ఆ బలమైన ఆకాంక్షతో తన శక్తి మేర మన మన ఆర్యవైశ్యులందరినీ కూడగట్టడానికి ప్రయత్నం చేసినటువంటి ప్రభుత్వ విశ్రాంత ఉపాధ్యాయుడు ధరం మల్లయ్యని సన్మానించడం జరిగింది.రెండవది మణికొండలో వాసవి అమ్మవారి గుడి కట్టడం కోసం నూతనంగా ఒక కార్యవర్గాన్ని సూచనప్రాయకంగా ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యవర్గాన్ని త్వరలో పూర్తిగా అందరికీ పత్రికా ప్రకటనగా ప్రకటించడం జరుగుతుంది.మూడవది మే మూడో తారీకు నాడు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మణికొండ కు విచ్చేసి అమ్మవారి గుడి సాధన కోసానికి మన ప్రయత్నాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి వెళ్తున్న ఈ సందర్భంగా ఆర్యవైశ్యుల సంఘటితాన్ని చూపించే విధంగా అత్యధికంగా మణికొండ లో ఉన్నటువంటి ఆర్యవైశ్యుల అందర్నీ ఆహ్వానిస్తూ ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానించడం జరిగింది.నాలుగవది మణికొండ లో ఉన్నటువంటి వివిధ ఆర్యవైశ్య సంఘాలను సంప్రదిస్తూ అమ్మవారి గుడి కట్టడం కోసం అందర్నీ ఏకతాటి మీదికి తెస్తూ వైశ్యులందరినీ ఈ గ్రూపులో కలపడం కోసం మరియు మణికొండలో నివసిస్తూ ఏ సంఘాలలో కూడా మిళితం కానటువంటి ప్రతి ఆర్యవైశ్య కుటుంబాన్ని ప్రతి గడపకు వెళ్లి అమ్మవారి గుడి కోసం కడుతున్నటువంటి ఈ కార్యక్రమాలను వివరిస్తూ ప్రతి ఆర్యవైశ్యున్ని ఈ ఉద్యమంలో పాలుపంచుకునే విధంగా ప్రజల్ని మమేకం చేయాలని నిర్ణయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎర్రం శ్రీనివాస్, కాచం నాగరాజు, సమత, బొడ్డు శ్రీధర్, వేణుమాధవ్, అడ్వకేట్ రత్నం మరియు తదితరులు అందరూ పాల్గొనడం జరిగింది.

## దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాల పంపిణి

### జిల్లా కలెక్టర్ డి. కే. బాలాజీ



మచిలీపట్నం , ఏప్రిల్ 21 (అజయ్ నారగాని నేటి శుభోదయ ): సమాజంలో ఇతరుల మాదిరిగానే విభిన్న ప్రతిభావంతులు చాలా గర్వంగా బ్రతకాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లో పాఠశాల విద్య సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేశామని వాళ్లకు ఏ ఏ అవసరాలు ఉన్నాయో గుర్తించడం జరిగిందన్నారు. ఆ మేరకు జిల్లాలో 132 మందికి 212 బ్యాటరీ మూడు చక్రాల వాహనాలు, చక్రాల కుర్చీలు, మూడు చక్రాల వాహనాలు, నడక కర్రలు తదితర ప్రత్యేక పరికరాలు 15,63,218 రూపాయల విలువతో కేంద్ర ప్రభుత్వం తరఫున అలింకో సంస్థ సహకారంతో అందజేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని విభిన్న ప్రతిభావంతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లబ్ధి పొందిన దివ్యాంగులు ప్రభుత్వం తమకు మూడు చక్రాల వాహనాలు అందజేసినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అధికారి డి టి డబ్ల్యూ ఫణి ధూర్జటి, దివ్యాంగుల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సి స్ సి సెంటర్ శ్రీ కృష్ణ నెట్ జోన్ ను ప్రారంభించిన

### మాజీ ఎమ్మెల్యే మెచ్చ



దమ్మపేట ప్రతి నిది**(నేటి శుభోదయ):** దమ్మపేట మండల పరిధిలో గల మందలపల్లి గ్రామం లో పోట్టా కృష్ణార్జున రావు నూతన సి ఎస్ సి సెంటర్ శ్రీ కృష్ణ నెట్ జోన్ ను అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించారు ఈ సందర్భంగా మెచ్చ మాట్లాడుతూ ప్రజలకు ఆన్లైన్ సేవలు కు సంబంధించి అన్ని ఇబ్బంది కలగకుండా చేయాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్,దారా యుగంధర్,మాజీ ఎంపీటీసీ అజయ్ కుమార్,మాజీ కో ఆప్షన్ సభ్యులు బుడే,కాశీని శ్రీను,ఆళ్ల జంగం,అడపా రాంబాబు,గుడుపూడి రవి,మండల బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసు బాబు,నియోజకవర్గ బి ఆర్ స్ వి అధ్యక్షులు వేంపాటి భరత్,నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాస్ రావు,బలుసు గోపి, కోర్స వెంకటేష్,మద్దెల పుల్లారావు,దండాబత్తుల కాంతారావు,అడపా నాయుడు,భాగ్య రాజు,తదితరులు ఉన్నారు.

## ఆగివున్న లారీ ఢీ కొని ఒకరి మృతి



గుడివాడ ఏప్రిల్ 21 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): ఆగిఉన్న లారీని ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో ఓ యువకుడు మృతి చెందగా మరో యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళితే సోమవారం తెల్లవారు జామున గుడివాడ నుండి చౌటపల్లి వెళ్తూ మార్గం మధ్యలో పాత మల్లాయపాలెం వద్ద ద్విచక్ర వాహనంతో ఆగివున్న లారీ ఢీ కొన్నారు. క్షతగాత్రులైన యువకులను విధి నిర్వహణలో ఉన్న బీట్ పోలీస్ సిబ్బంది సహాయంతో గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.. మృతి చెందిన యువకుడు పాలంకి రాకేష్ (19), ప్రాణాపాయ స్థితిలో కోసణం వరుణ్ తేజ (18) వున్నారు.మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలించారు. ఈ మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా ముగిసిన అగ్నిమాపక శాఖ వారోత్సవాలు



గుడివాడ ఏప్రిల్ 21 ( అజయ్ నారగాని నేటి శుభోదయ) : ప్రస్తుత వేసవి సీజన్ లో అగ్ని ప్రమాదాల నియంత్రణపై ప్రజలు అవగాహన కలిగి ఉంటూ, ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై అప్రమత్తంగా ఉండాలని గుడివాడ డిఎస్పి ధీరజ్ వినీల్ సూచించారు. గుడివాడ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో గుడివాడ డి.ఎస్.పి ధీరజ్ వినిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ పరికరాలు, యంత్రాలను డీఎస్పీ పరిశీలించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు మరియు, విపత్కర సందర్భాలు తలెత్తినప్పుడు తీసుకునే తక్షణ చర్యలను ఫైర్ ఆఫీసర్ ఆంజనేయులు, అగ్నిమాపక సిబ్బంది డిఎస్పీకి వివరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ మరియు అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ తెలంగాణ రాష్ట్ర గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయిన కుంజా సంతోష్ కుమార్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం, ఏప్రిల్ 21,( నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర స్థాయి కమిటీ ఇటీవల నిర్వహించిన నియామక ప్రక్రియలో భాగంగా, పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు కుంజా సంతోష్ కుమార్ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కుంజా సంతోష్ కుమార్ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా కి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి కి, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా కళ్యాణ్ నాయక్ కి, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనావత్ రవి నాయక్ కి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే సమయంలో, గిరిజనుల హక్కుల కోసం కృషి చేయడం, గిరిజన యువతలో చైతన్యం నింపడం, పార్టీ సిద్ధాంతాలను, పార్టీ కార్యకలాపాలను, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భావజాలాన్ని రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లోకి తీసుకెళ్లేందుకు తన శక్తివంచనలేకుండా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగిన వార్షికోత్సవ వేడుకలు

### రవిబాబు, సుభద్ర దంపతులను ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు




నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు ప్రధానోపాధ్యాయులు డి వీరభద్రయ్య ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాశాఖ అధికారి సిహెచ్ రమణయ్య, కాకోళ్లు వారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి బాల భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.



### రవి బాబు,సుభద్ర దంపతులను ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు

పాఠశాల అభివృద్ధి కొరకు మరియు మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి భోజనశాల భోజనశాల నిర్మాణానికి ఆర్థిక సహకార అందించిన స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయురాలు శ్రీమతి సుభద్ర రవిబాబు లను ఉపాధ్యాయులు ,విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు



## ప్రభుత్వ ఆసుపత్రుల్లో గుండెపోటు నియంత్రణ ఇంజక్షన్లు సిద్ధం

విజయవాడ ఏప్రిల్ 21 (అజయ్ నారగాని నేటి శుభోదయ): గుండె పోటు వస్తే అత్యవసరం గా వేసే 40,000 వేల రూపాయలు విలువ గల ఇంజక్షన్ ను ప్రభుత్వం హాస్పిటల్స్ లో అందుబాటులో ఉంచింది. ఈ ఇంజక్షన్ ను బాధితులకు పూర్తి ఉచితంగా వేస్తారు.ఈ విషయం తెలియక చాలా మంది ప్రవేట్ హాస్పిటల్ లకు వెళ్లి 40,000 వేల రూపాయలు ఖర్చు పెట్టి ఇంజక్షన్ వేయించుకొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఈ ఇంజక్షన్ ను ప్రభుత్వ హాస్పిటల్ ల లో ఉంచిన విషయం అందరికీ తెలియచేయవలసిందిగా కోరుచున్నాము. విజయవాడ నుంచి పెద్దకంచర్లకు వరిలోడుతో వెళుతున్న లారీ డ్రైవర్కు గుండెపోటు రావడంతో సమీపంలో ఉన్న వినుకొండ ప్రభుత్వ 5? తీసుకెళ్లగా 40వేలు విలువ చేసే ఇంజక్షన్ ను డాక్టర్ చేశారు. దీంతో కోలుకున్నాడు. లారీ డ్రైవర్ వెంటనే కోలుకున్నాడు.

## పాలిసెట్, పోలిటెక్నిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టం



మచిలీపట్నం ఏప్రిల్ 21( అజయ్ నారగాని నేటి శుభోదయ ) : జిల్లాలో ఈనెల 30వ తేదీన జరుగునున్న పాలిసెట్పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు అధికారులను కోరారు. సోమవారం కలెక్టరేట్లో జిల్లా రెవెన్యూ అధికారి చాంబర్లో పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్టుపాలిసెట్ 2025 నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డి కే బాలాజీ ఆదేశాల మేరకు ఈనెల 30వ తేదీన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మచిలీపట్నం గుడివాడ అవనిగడ్డ నియోజకవర్గాల్లోని 10 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. మొత్తం 4,546 మంది పరీక్షలకు హాజరువుతున్నారని పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. ముఖ్యంగా ఫ్లయింగ్ స్క్వాడ్లు ఏర్పాటుకు అధికారులను నియమించాలన్నారు. సమన్వయ కేంద్రాలు ఉన్నచోట పోలీస్ స్టేషన్లో ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల కట్టలను భద్రపరిచేందుకు సంబంధిత పోలీస్ అధికారులకు సూచనలు జారీ చేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో వైద్య ఆరోగ్యశాఖ వైద్య శిబిరాలను ఏర్పాటుచేసి ప్రథమ చికిత్స పరికరాలు, అవసరమైన మందులు శానిటైజర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిరంతరం విద్యుత్తు సరఫరా ఉండేలాగున తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యే విధంగా అన్ని బస్టాండుల నుండి పరీక్షా కేంద్రాలకు ఆర్టీసీ బస్సులను ఉదయము, మధ్యాహ్నము నడపాలన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద బి ఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 ప్రకారం అంతర్జాల కేంద్రాలు, జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని సంబంధిత మండలాల తహసీల్దారులు ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యార్థుల కోసం మంచినీరు తదితర వసతుల ఏర్పాట్లు సమన్వయకర్త పర్యవేక్షించాలన్నారు. జిల్లా విద్యాధికారి వారి కార్యాలయ సీనియర్ అధికారులను ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించి జిల్లా సమన్వయ కర్త వద్దకు పంపాలన్నారు జిల్లా పంచాయతీ అధికారి మచిలీపట్నం గుడివాడ మున్సిపల్ కమిషనర్లు అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పారిశుధ్యం పర్యవేక్షించాలన్నారు. ఈ సమావేశంలో పాలిటెక్నిక్ జిల్లా సమన్వయకర్త శైలజ, మచిలీపట్నం మున్సిపల్ కమిషనర్ బాపిరాజు,ఆర్టిసి డిఎం పెద్దిరాజు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి




రాథోడ్ (నేటి శుభోదయ)మధిర, ఏప్రిల్ 21 :- ఈనెల 25 నుండి 27 వరకు ఖమ్మంలో జరిగే ఎస్ఎఫ్ఐ తెలంగాణ ఐదవ రాష్ట్ర మహాసభలులి జయప్రదం కోరుతూ ఎస్ఎఫ్ఐ మధిర మండల కమిటీ ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మార్త ప్రశాంత్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి సుమారు వెయ్యి మంది ప్రతినిధులు హాజరై రాష్ట్ర విద్యారంగ సమస్యల పైన చర్చించి భవిష్యత్తు పోరాటాలకు ప్రణాళిక తయారు చేయనున్నట్లు తెలియజేశారు. ఈనెల 25న ఖమ్మం లో భారీ విద్యార్థి ప్రదర్శన జరుగుతుందని దానిని విద్యార్థులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల ఉపాధ్యక్షులు మారబత్తుల మణి వెలిజాల గోపి నాద్ వెంకటేశ్వర్లు రవి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులు సమతుల్య ఆహారం తీసుకోవాలి

### గోళ్ల పద్మజ - డాక్టర్ షేక్ నాయబ్ రసూల్




నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): గర్భవతులు మంచి సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల శిశు ఆరోగ్యంగా జన్మిస్తారని అన్నారు. సోమవారము ఐసిడిఎస్ సూపర్వైజర్ గోళ్ల పద్మజ ఆధ్వర్యంలో మండలంలోని అయ్యన్నకోట అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ గోళ్ల పద్మజ, స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ వెయ్యి రోజుల బంగారు రోజుల గురించి గర్భవతులకు బాలింతలకు తల్లులకు వివరించడం అయినది. గర్భవతులు ప్రతి నెల డాక్టర్ల సలహాల మేరకు టీకాలు తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహారం పాలు, గుడ్లు, ఆకుకూరలు, మాంసం, డ్రై ఫ్రూట్స్, చిక్కీలు, పండ్లు క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. పిల్లల్లో ఊబకాయ ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు కిషోర బాలికల్లో రక్తహీనత నివారణ కొరకు ఆరోగ్యశాఖ వారు ఇచ్చే విటమిన్ మాత్రలను సి విటమిన్ లను తీసుకోవాలన్నారు. అనంతరం మాతా శిశు సుఖీభవ సామూహిక సీమంత వేడుకలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో అయ్యన్నకోట, అయ్యవారిపల్లి, పాగోలు వారి పల్లి అంగన్వాడి కార్యకర్తలు, గర్భవతులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధి కి కృషి చేయండి... జడ్పీటీసీ రావెళ్ల




నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు/ ఉదయగిరి): గ్రామాల అభివృద్ధి కి ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలనీ జడ్పీటీసీ రావెళ్ల నాగేంద్ర అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపీపీ గవదకట్ల వెంకట లక్ష్మమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వరికుంటపాడు జడ్పిటిసి రావెళ్ళ నాగేంద్ర, వరికుంటపాడు వైస్ ఎంపీపీ దేవన బోయిన మధు లు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో పార్టీల రహితంగా వ్యవహరించి అభివృద్ధికి సహకరించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఈఓ పి ఆర్ డి నాగూర్ వలి, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు



## బిఆర్ఎస్ 27వ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు భారీగా తరలిరండి.

## బిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు పిలుపు

శంషాబాద్ ప్రతినిధి. (నేటి శుభోదయ): వరంగల్ జిల్లా ఎల్కతుర్తి వేదికగా ఈనెల 27వ తేదీన నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ నేతలు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ వేడుకల్ని విజయవంతం చేయాలని కోరుతూ శంషాబాద్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సీనియర్ ఉద్యమ నేత మంచర్ల మోహన్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సోమవారం నిర్వహించిన పార్టీ ముఖ్య నేతల సమావేశం అనంతరం మోహన్ రావు మీడియాతో మాట్లాడారు.... బి ఆర్ఎస్ పార్టీ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగించబోతున్న సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవ వేడుకల్లో ప్రతి నాయకుడు, కార్యకర్త పాల్గొని విజయవంతం చేసేందుకు ముందుకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఈనెల 27 ఉదయమున వరంగల్ ప్రాంతానికి పెద్ద ఎత్తున తరలి వెళ్లేందుకు తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని ముచ్చర్ల మోహన్రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10 లక్షల మంది



పార్టీ శ్రేణులతో ఈ వేడుకలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని ప్రతి ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చేందుకు చొర చూపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. బి ఆర్ ఎస్ పార్టీ నిర్వహించే సిల్వర్ జూబ్లీ వేడుకలు, అలాగే నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మోహన్ రావు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. 10 లక్షల మందితో నిర్వహించే సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవంలో పార్టీ నేతల్లో మరింత జోషిని నింపే అవకాశం ఉందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. మాయమాటలతో అదే కాలంలో కొచ్చిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షం తో పాటు రైతులు ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్పై నమ్మకం కోల్పోయిన ప్రజలు తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు అన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవ వేడుకలకు రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అలాగే నియోజకవర్గాలుగా మండలాలుగా మున్సిపాలిటీలుగా ఇన్చార్జిలు పార్టీ సీనియర్ నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రానున్న నేపథ్యంలో శంషాబాద్ ప్రాంతం నుంచి కూడా అధిక సంఖ్యలో తరలి వెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మోహన్ రావు పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నిఘా నేత్రం..!

**అక్రమ మైనింగ్ పై ఉక్కు పాదం..!**
**అక్రమ మైనింగ్ వాహనాలను వెంబడించి పట్టుకున్న ఎమ్మెల్యే..!**
**రెవిన్యూ అధికారులను పిలిపించి అప్పగించిన వైనం..!**
**మైనింగ్ మాఫియా ఉదయగిరిని విడిచి వెళ్ళండి లేదంటే వెంబడిస్తా..!**
**ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్..!**

నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (ఉదయగిరి/ వింజమూరు): ఎమ్మెల్యే నిఘా నేత్రంతో అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న వాహనాలను వెంబడించి పట్టుకున్న సంఘటన వింజమూరు మండలం నల్లగొండ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామ సమీపంలో ఉన్న నల్ల కొండ వద్ద గత కొద్ది రోజులు నుండి అక్రమంగా గ్రావెల్ తరలించి డంపింగ్ చేసుకుంటున్నారు. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి రెండు రోజుల క్రితం వచ్చింది. బిజీ షెడ్యూల్లో ఉన్న ఎమ్మెల్యే ఖాళీ సమయాన్ని చూసుకొని సోమవారం 11 గంటల సమయంలో ఎవరికి సమాచారం ఇవ్వకుండా నల్లగొండ్ల గ్రామానికి చేరుకున్నారు. అక్కడ సీక్రెట్ ఆపరేషన్ చేసి వాహనాలను వెంబడించి పట్టుకొని ఆ తర్వాత అధికారులకు ఫోన్ చేసి వారిని పిలిపించి వాహనాలను అప్పగించారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ



నియోజకవర్గంలో కొంతమంది పని కట్టుకొని నా పేరు చెప్పుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారు. వారికి అధికారులు కూడా సహకరిస్తున్నట్లు సమాచారం , నేను ఎప్పుడూ ఎవరికీ చెప్పను, ఏదైనా అత్యవసరమైతే నేనే డైరెక్ట్ గా మాట్లాడుతా, నేను మాట్లాడితేనే తీసుకోండి, నా పేరు చెప్తే వినకండి, అని అధికారులకు మాస్ వార్నింగ్ ఇచ్చారు. అలసత్వం ప్రదర్శిస్తూ అక్రమాలకు తావిస్తే



చర్యలు తప్పవని హెచ్చరించారు. వింజమూరు మండలం నల్ల గొండ్ల గ్రామంలో ఉప సర్పంచ్, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ పంచాయతీ తీర్మానం కూడా ఇస్తామని చెప్పి మరి అక్రమ గ్రావెల్ తవ్వకానికి పాల్పడ్డారన్నారు. వీరిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు



తెలియజేసినట్లు తెలిపారు. వీరి సొంత లాభానికి నాకు మాట తెస్తున్నారని దీనిని ఎట్టి పరిస్థితుల్లో సహించబోను అని తెలిపారు.



ఉదయగిరిని మైనింగ్ మాఫియా విడిచి వెళ్లాలని లేదంటే వెంబడిస్తానని హెచ్చరించారు. నియోజకవర్గ ప్రజలు కూడా మన విలువైన సంపదను మనమే కాపాడుకోవాలని అన్ని చోట్లకు నేను రాలేనని, గ్రామస్థాయిలోనే అరికట్టాలని పిలుపునిచ్చారు. అవసరమైన సమయంలో నాకు సమాచారం అందించాలని తెలియజేశారు. అధికారులు కూడా అప్రమత్తంగా ఉంటూ ఇటువంటి వాటికి తావు లేకుండా చూడాలని హితవు పలికారు.

## రైతు దిగుబడి పెంచే దిశగా వ్యవసాయ శాఖ చర్యలు

### రైతు మహోత్సవంలో మంత్రుల పిలుపు.

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** రాష్ట్రవ్యాప్తంగా రైతు సంక్షేమాన్ని లక్ష్యంగా ఏర్పాటు చేసిన రైతు మహోత్సవంలో పలువురు రాష్ట్ర మంత్రులు, సలహాదారులు వ్యాఖ్యలు చేశారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలన్న పిలుపు నిచ్చారు. రైతులు అప్పుల్లో నుంచి బయటపడేలా సహకార సంస్థలు, మార్కెట్ కమిటీలు, వ్యవసాయ శాఖ కృషి చేయాలన్నారు. పోచారం శ్రీనివాసరెడ్డి ( ప్రభుత్వ సలహా దారు) మాట్లాడుతూ, రైతుకు ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం వచ్చేలా విధానాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. మహమ్మద్ అలీ షబ్బీర్ (రాష్ట్ర సలహాదారు) మాట్లాడుతూ, గత ప్రభుత్వం లో వడగండ్ల వానల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వలేదని గుర్తు చేశారు.






ప్రాణహిత-చేవెళ్ల ప్యాకేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రులను కోరారు. డా. భూపతిరెడ్డి (రూరల్ ఎమ్మెల్యే) మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్ల విషయంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఆయిల్ ఫాం, జొన్న, మక్కల వంటివాటిని ప్రోత్సహించాలని సూచించారు. వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయాలని మంత్రులను కోరారు. బొమ్మా మహేష్ కుమార్ గౌడ్ (టీ పీసీసీ అధ్యక్షుడు) మాట్లాడుతూ, "రైతుల ఓట్లతోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇది రైతు ప్రభుత్వమే" అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల్లో ముంచినప్పటికీ, కాంగ్రెస్ ఆరు హామీలతో పాటు సన్న బియ్యం పథకం కొనసాగిస్తోంది అన్నారు. జూపల్లి కృష్ణారావు (జిల్లా ఇంచార్జి మంత్రి) పసుపు బోర్డును జిల్లాలో




ఏర్పాటు చేసినందుకు కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఉపయుక్త కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వడగండ్ల వానల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం త్వరలోనే అందిస్తామని హామీ ఇచ్చారు. తుమ్మల నాగేశ్వరరావు (వ్యవసాయ శాఖ మంత్రి) మాట్లాడుతూ, రైతుల్లో చైతన్యం, అవగాహన పెంచేందుకే రైతు మహోత్సవాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును త్వరలో ప్రారంభించి, నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి కొరత ఉండదని, లోపాలుంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి (నీటి పారుదల, సివిల్ సప్లయిస్ మంత్రి) మాట్లాడుతూ, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగమైపోయిందని విమర్శించారు. అయినా రైతులు పెద్దఎత్తున పంటలు పండించి 281 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో దేశంలో రికార్డు సృష్టించారని కొనియాడారు. సన్న బియ్యం ద్వారా రాష్ట్రంలో 3.1 కోట్ల మందికి నిత్యావసరాలు అందిస్తున్నామని తెలిపారు.

## కుక్కల దాడిలో గాయపడిన విద్యార్థి పట్టించుకోని గ్రామ కార్యదర్శి



శంకర్పల్లి మండలం : ఏప్రిల్ 21: (నేటి శుభోదయన్యూస్): విచ్చలవిడిగా కుక్కలు జనాలపై స్వైర విహారం చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ఆదివారం రాత్రి మహమ్మద్ హమీద్ ఐదో తరగతి రేవతి స్కూల్ విద్యార్థి తీవ్ర రక్త గాయాలకు గురైన సంఘటన శంకర్పల్లి మండల్ పరిధిలోని దొంతన్ పల్లి గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా శంకర్పల్లి సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామ కార్యదర్శికి విద్యార్థి తండ్రి మహమ్మద్ ఖాదర్ ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని తనకు ఫోన్ చేసి చెప్పడం జరిగింది అన్నారు. విద్యార్థి ఒంటిపై కనిపిస్తున్న రక్త గాయం చేస్తుంటే అదృష్టవశాత్తు ప్రాణగండం తప్పినట్లు అర్థమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత సంవత్సరం నుండి కూడా ఇలాంటి సంఘటనలు హైదరాబాదులో జరుగుతున్నాయని టీవీలో పత్రికలు కూడా చూపిస్తున్న విషయాన్ని నరేష్ కుమార్ గుర్తు చేశారు. కాబట్టి వెంటనే కార్యదర్శి ఎంపీడీవో, ఎమ్మార్వో, స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నరేష్ కుమార్ సూచించారు.



## పవర్ లిఫ్టింగ్ జిల్లా క్రీడాకారులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

జిల్లా జనరల్ సెక్రటరీ జీవీరామిరెడ్డి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, ఏప్రిల్ 21, (నేటి శుభోదయ): ఖమ్మంలో జరిగిన రెండు జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్టు, మాస్టర్ టీం ఛాంపియన్ షిప్ ను కైవసం చేసుకోగా భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన డివి శంకర్రావు ( రిటైర్డ్ ఎస్బిఐ మేనేజర్) మాస్టర్ 4 క్యాటగిరిలో 83 కేజీ విభాగంలో 60 కేజీల బరువు ఎత్తి బంగారు పతకం సాధించారు. అంతేకాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మాస్టర్ టీం చాంపియన్షిప్ కూడా కైవసం చేసుకుంది. అలాగే ఈనెల 18 19 తారీకులలో హైదరాబాదులో జరిగిన క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో 66 కేజీల విభాగం లో మోడెం వంశీకి బంగారు పతకం, మాస్టర్ 2 విభాగంలో 93 కేజీ కేటగిరీలో భవాని శంకర్ కు రజిత పతకం, ఎం రంగారావుకు మాస్టర్ 2 విభాగంలో 105 కేటగిరీలో బంగారు పతకం సాధించినట్లు జిల్లా జనరల్ సెక్రటరీ జీవీ రామిరెడ్డి తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తన కార్యాలయంలో సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా జిల్లాకు మంచి పేరు తెస్తున్న క్రీడాకారులను మరియు జిమ్ కోచ్ లను జిల్లా అసోసియేషన్ సభ్యులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి, డివి శంకర్రావు, ఎం రంగారావు, భవాని శంకర్ పాల్గొన్నారు.

## సింగిల్ నెంబర్ లాటరీ నిర్వహిస్తే కఠిన చర్యలు

ఇకపై లాటరీ కొనసాగిస్తే నిర్వహకులపై పీడీ యాక్ట్ నమోదుచేసి, నగర బహిష్కరణ చేస్తాం

ఆరుగురు లాటరీ నిర్వాహకులు అరెస్ట్ - అవనిగడ్డ డీఎస్పీ టి.విద్యశ్రీ



మచిలీపట్నం ఏప్రిల్ 21 ( అజయ్ నారగాని నేటి శుభోదయ): సింగిల్ నంబర్ లాటరీ జూదం నిర్వహణపై కఠిన చర్యలు తీసుకుంటామని అవనిగడ్డ డీఎస్పీ టి.విద్యశ్రీ స్పష్టం చేశారు. సోమవారం చల్లపల్లి పోలీసు స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు ఆదేశాల మేరకు డీఎస్పీ పర్యవేక్షణలో చల్లపల్లి సిఐ, స్పెషల్ టీమ్ ఆధ్వర్యంలో లాటరీ నిర్వహకులపై దాడులు నిర్వహించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. చల్లపల్లి ప్రాంతంలో లాటరీ జూదం నిర్వహిస్తున్న నిర్వాహకులు పసుపులేటి లీలాప్రసాద్, మహమ్మద్ మస్తాన్ (చినబాబు), ముచ్చు రామ సుబ్బారావు, పఠాన్ ఫరీద్ బాబా, మెండు వీరబాబు, కుంభా నాగ మల్లేశ్వరరావు (చమురు)లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. రూపాయికి 60 రూపాయలు ఇస్తామని ఆశ చూపి ప్రజల నుంచీ డబ్బులు వసూలు చేసి ప్రజలను మోసం చేస్తున్నారనీ.. ఇందుకోసం కొంతమందిని నియమించుకున్నట్లు చెప్పారు. ఈ జూదంలో పేదలు, కుటుంబాలు దెబ్బతిన్నాయన్నారు. తమ విచారణ అనంతరం 19 మందిపై కేసు నమోదు చేసి రెండు ఫోన్లు, 7900 నగదు, ఐదు లాటరీ పేపర్లను సీజ్ చేసి, అరెస్ట్ చేసిన ఆరుగురిపై గతంలో సింగిల్ నంబర్ లాటరీ కేసులతో పాటు క్రిమినల్ కేసులు ఉన్నందున మొవ్వ కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉందనీ..మిగిలిన వారిని అదుపులోకి తీసుకుంటామన్నారు. సమావేశంలో చల్లపల్లి సిఐ కె.ఈశ్వరరావు, ఎస్ఐ పివిఎస్.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ నేక్నాపూర్లో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



మణికొండ ప్రతినిధి. (నేటి శుభోదయ): మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నిక్నాపూర్ లో సోమవారం సాయంత్రం నిర్వహించిన జై భీమ్ జై సంవిధాన్ లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. నిక్నాపూర్ గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. నిక్నాపూర్ చౌరస్తా నుంచి ర్యాలీగా బయలుదేరి కాలనీలో ర్యాలీ నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్ళి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా,అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని,ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కే రామకృష్ణారెడ్డి, గుడ్డి మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## టిడిపి యువ నాయకులు బండ్ల నారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మద్దిశెట్టి, పాలపర్తి



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): టిడిపి యువ నాయకులు, 281 బూత్ ఇంచార్జ్ బండ్ల నారాయణ జన్మదిన వేడుకలు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు పాలపర్తి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు మద్దిశెట్టి రవి లు బండ్ల నారాయణను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## గోపులారం గ్రామంలో పగిలిపోయిన మ్యాన్ హెూల్స్

వెలగని వీధి దీపాలు చీకట్లో పాములు - పట్టించుకోని గ్రామ సెక్రటరీ







శంకర్పల్లి: ఏప్రిల్ 21: (నేటి శుభోదయ న్యూస్): శంకర్పల్లి మండల పరిధిలోని గోపులారం గ్రామంలో మ్యాన్ హెూల్స్ పగిలిపోయి ఉన్నాయి. రాత్రి వేళలో వీధి దీపాలు వెలగడం లేదు. ఇండ్ల ముందు, రోడ్లపైకి చీకట్లో పాములు వస్తున్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గ్రామ సెక్రటరీకి ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని యువకుడు చీర రవికుమార్ యాదవ్ మీడియాకు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో ఉన్న సమస్యలను తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. కార్యక్రమంలో చీర సాయి, కుమ్మరి శ్రీకాంత్, కావలి మల్లేష్, బొమ్మే లక్కీ, బొమ్మే సన్నీ, కుంటి రాఘవేందర్, కుంటి ఆనంద్ పాల్గొన్నారు.

## ప్రారంభమైన కంఠమహేశ్వర స్వామి ప్రతిష్ట మహెూత్సవాలు



ఖమ్మం, కొణిజర్ల,**(నేటి శుభోదయ):** శ్రీ బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి స్వగ్రామమైన ఖమ్మం జిల్లా, కొణిజర్ల మండలం కొండ వనమాల లో వారి కుల దైవం కంట మహేశ్వర స్వామి సురమాంబాదేవి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు ప్రారంభమైనట్లు వత్సవాయి రవి తెలిపారు. అందులో భాగంగా సోమవారం గౌడ కులస్తులందరూ మాలధారణ ధరించటంతో పాటుగా విగ్రహాలు ఊరేగింపు, గౌడ పురాణం, కార్యక్రమాలు ప్రారంభమైనట్లు తెలిపారు.









మంగళవారం ఉదయం ఇంటింటా జలబిందెలు తీయటం, గుడి వద్ద గణపతి పూజ, పుణ్యా వచనం, మండపారాధన, నవగ్రహ పూజ, వాస్తు పూజ, గండ దీపం,గణపతి హెూమం కంఠమహేశ్వర స్వామి సురమాంబ దేవి హెూమం కుంకుమ పూజ దీపోత్సవం జరుగునని తెలియజేశారు. బుధవారం ఉదయం 7:54 గంటలకు విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగునుంది. మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం, సాయంత్రం గ్రామదేవతల పూజ,బోనాలు తీయడం, స్వామి కథ, స్వామి వారి కళ్యాణం జరగనుందని ఆయన తెలియజేశారు. స్వామివారి కల్యాణంతో ప్రాణప్రతిష్టతంతూ ముగుస్తుందని ఆయన తెలిపారు.

## టిడిపి యువ నాయకులు బండ్ల నారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మెంటా, ఉప్పలపాటి, కొండా, పాలపర్తి







నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): టిడిపి యువ నాయకులు, 281 బూత్ ఇంచార్జ్ బండ్ల నారాయణ జన్మదిన వేడుకలు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మెంటా నరసింహారావు, ఉప్పలపాటి హరిబాబు, కొండా నరసింహులు, పాలపర్తి రమణయ్య లు బండ్ల నారాయణను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## జార్ఖండ్ లో భారీ ఎన్ కౌంటర్

ఎనిమిది మంది మావోయిస్టు మృతి





ఖమ్మం, చింతూరు, నేటి శుభోదయ (ఖమ్మం ప్రత్యేక ప్రతినిధి) : జార?ండ్ లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. పోలీసుల కాల్పుల్లో ఎనిమిది మావో యిస్టులు మృతి చెందారు. భద్రతాబలగాలు, మావోయి స్టుల మధ్య కాల్పులు కొన సాగుతున్నాయి. ఘటనా స్థలంలో పోలీసులు భారీ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఈరోజు ఉదయం 5.30 గంటల ప్రాంతంలో. కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు మవోయి స్టులు ఎదురుపడటంతో కాల్పులు జరిపినట్లు తెలిపారు. బొకారో జిల్లాలో సిఆర్పిఎఫ్ కోబ్రా కమాండోలతో జరిగిన ఎన్కౌంటర్లో ఆరుగురు నక్సలైట్లు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు.లాల్పానియా ప్రాంతంలోని లుగు హిల్స్ ప్రాంతంలో ఈ కాల్పులు జరిగాయి.209 కమాండో బెటాలియన్ ఫర్ రిసొల్యూట్ యాక్షన్ కోబ్రా, దళాలు ఈ ఆపరేషన్ నిర్వహించాయి, ఇందులో ఎనిమిది మావోయిస్టులు మరణించినట్లు పోలీస్ అధికార వర్గాలు తెలిపాయి.





## టిడిపి యువ నాయకులు బండ్ల నారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పలపాటి, ఈర్ల, జెసిబి కోటిరెడ్డి



**నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): టిడిపి యువ నాయకులు, 281 బూత్ ఇంచార్జ్ బండ్ల నారాయణ జన్మదిన వేడుకలు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఉప్పలపాటి హరిబాబు, ఈర్ల సత్యనారాయణ, జెసిబి కోటిరెడ్డి లు బండ్ల నారాయణను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు**

## జై బాపు, జై బీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం



మంథని, ఏప్రిల్ -21(నేటి శుభోదయ దినపత్రిక): మంథని మండలంలోని వెంకటాపూర్, మల్లారం, అరేంద గ్రామాలలో ఏఐసీసీ టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. గ్రామ వీధుల్లో తిరుగుతూ -జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించారు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతు.





..మహాత్మాగాంధీ ,అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించు కుందాం అని అన్నారు.జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల, ఎస్సీ సెల్ నాయకులు,ఎస్టీ సెల్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ మణుగూరు సీఐ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / మణుగూరు, ఏప్రిల్ 21,( నేటి శుభోదయ): అవినీతి నిరోధక శాఖకు నమ్మదగిన సమాచారం మేరకు ఆ శాఖ డిఎస్పి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు సిఐ సతీష్ కుమార్ భూమి విషయంలో ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేస్తానని అలా చేయకుండా ఉండాలంటే తనకు లంచంగా డబ్బులు ఇవ్వాలని అడగగా తమ వద్ద 4 లక్షల రూపాయల డిమాండ్ చేశారని ఏసీబీ అధికారులకు అందిన సమాచారం మేరకు ముందుగానే అక్కడ చేరుకున్న ఏసీబీ అధికారులు. తమకు సంబంధించిన డబ్బులను ముందుగానే సిద్ధం చేసి ఉంచుతారు. మణుగూరు సిఐ సతీష్ మధ్యవర్తిగా గోపి అనే వ్యక్తిని పంపించగా ముందుగానే సమాచారం అందుకున్న ఏసీబీ అధికారులు సంఘటన స్థలంలోనే మధ్యవర్తి డబ్బులు తీసుకుంటుండగా ప్రత్యక్షంగా ఏసీబీ అధికారులు పట్టుకునారు. అనంతరం పూర్తి వివరాల సేకరించిన ఏసీబీ అధికారులు సిఐ డబ్బులు తీసుకోమంటేనే తాను తీసుకున్నట్లు తెలిపిన నిందితుడు. అదే సమయంలో మణుగూరు సిఐ ఒక కేసు నిమిత్తం కొత్తగూడెంలో ఉన్న సిఐను అదుపులోకి తీసుకొని మణుగూరు తరలించి మణుగూరు పోలీస్ స్టేషన్ లోనే విచారణ జరిపారు. విచారణ అనంతరం నిజం నిర్ధారణ జరగగా వారిపై కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు ఏ వన్ ముద్దాయిగా సిఐ సతీష్ ను ఏ 2 గా గోపిని నిందితులుగా చేర్చడం జరిగింది. అనంతరం ఏసీబీ డీఎస్పీ రమేష్ మాట్లాడుతూ నిందితులను వరంగల్ ఏసీబీ కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## టిడిపి యువ నాయకులు బండ్ల నారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ వైద్యశాల డైరెక్టర్ ముబీనా మౌలాలి



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): టిడిపి యువ నాయకులు, 281 బూత్ ఇంచార్జ్ బండ్ల నారాయణ జన్మదిన వేడుకలు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు, ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ముబీనా మౌలాలి బండ్ల నారాయణను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## ఈనెల 22,23,24 తేదీలలో ఎన్టీఆర్ స్టేడియం లో పంచాయతీరాజ్ స్పోర్ట్స్



గుడివాడ ఏప్రిల్ 21 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): కృష్ణా జిల్లా పంచాయతీ రాజ్ స్పోర్ట్స్ %ు%కల్చరల్ మీట్ గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం లో ఈనెల 22,23,24 తేదీలలో మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని స్పోర్ట్స్ -కల్చరల్ మీట్ సభ్యులు తెలిపారు. పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల, 22,23, 24 తేదీలలో గుడివాడ లోని ఎన్టీఆర్స్టేడియంలో ఈ మీట్ జరుగుతుందని.. జిల్లా పంచాయతీ కార్యాలయం సిబ్బంది, డివిజనల్ పంచాయతీ అధికారులు వారి సిబ్బంది, ఈఓ పిఆర్ - ఆర్డి లు, జిల్లాలో గల 25 మండలాలలో గ్రామ పంచాయతీలలో పనిచేసే పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ అసిస్టెంట్స్, బిల్ కలెక్టర్లు, ఆఫీస్ సబార్డినేట్లు, కాంట్రాక్టు సిబ్బంది, క్లాప్ మిత్రాలు, ఎమ్ ఎల్ సీలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు సుమారు 1500 మంది హాజరు కానున్నారని తెలిపారు. వివిధస్పోర్ట్స్ ఈవెంట్స్ లో పాల్గొనడానికి 200 మంది నమోదు చేసుకున్నారని అన్నారు. 24 సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమమాలు అనంతరం బహుమతి ప్రదానోత్సవంతో మీట్ ముగుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా స్పోర్ట్స్ కమిటీ అధ్యక్షులు బొమ్మసాని శ్రీనివాస్, సభ్యులు బగ్గా జగదీశ్,రాధాకృష్ణ, ప్రకాష్, కోటయ్య జిల్లా కల్చరల్ కమిటీ అధ్యక్షులు రాజబాబు, కన్వీనర్ వంగా శ్రీనివాస్(వంశీ), ఓగిరాల తిరుమల వెంకటరత్నం, గుడివాడ రూరల్ మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మంథని తాహసిల్దార్ కు సన్మానం

బిజేపీ జిల్లా అధికార ప్రతినిధి క్రాంతి కుమార్



మంథని, ఏప్రిల్-21(నేటి శుభోదయ దినపత్రిక): మంథని తహసీల్దార్ (ఎమ్మార్వో) గా ఇటీవల నూతన బాధ్యతలు స్వీకరించిన గిరివేన కుమారస్వామి ని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించిన బీజేపీ పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి,మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్. ఆయన వెంట బీజేపీ నాయకులు నారమల్ల కృష్ణ ఉన్నారు.

## వేద బ్రాహ్మణులను సమాజంలో గౌరవించాలి



పులిచెర్ల,ఏప్రిల్ 29 ,(నేటి శుభోదయ):- ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం పుత్తూరులో శ్రీ గాయత్రి భవన్ లో వైభవంగా జరిగింది. సమావేశానికి సమాఖ్య గౌరవాధ్యక్షులు శివకుమార్ శర్మ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పాలూరి రామకృష్ణ శర్మ మాట్లాడుతూ వేద బ్రాహ్మణులను సమాజంలో గౌరవించాలని అన్నారు. వేదం హరి మాట్లాడుతూ ఎన్ని బ్రాహ్మణ సంఘాలు ఉన్న బ్రాహ్మణులంతా ఐకమత్యంగా ఉండాలన్నారు. శివకుమార్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం పురోహితాన్ని బ్రాహ్మణ కుల వృత్తిగా గుర్తించాలని అన్నారు. నూతన అధ్యక్షుడు వంద వాసు మహేష్ శర్మ మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పురోహిత సమాఖ్యను ఆదర్శంగా నిలిపేందుకు అందరము ఐకమత్యంతో పని చేద్దామని అన్నారు. సమావేశంలో కమిటీ నాయకులు అరిపిరాల శ్రీనివాసులు, చింతలపూడి సాయి కృష్ణ శర్మ, లక్ష్మీ నరసింహ శర్మ, లంక నవీన్ శర్మ, పురాణం నవీన్ శర్మ, శ్రీకాంత్ శర్మ, మునిరాజశర్మ ప్రసంగించారు. నియామక పత్రాలను అందజేసి ప్రమాణం చేయించారు.

## టిడిపి యువ నాయకులు బండ్ల నారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మెంటా, తడికమళ్ళ, ఉప్పలపాటి





నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): టిడిపి యువ నాయకులు, 281 బూత్ ఇంచార్జ్ బండ్ల నారాయణ జన్మదిన వేడుకలు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు తెలుగు యువత కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు తడికమళ్ళ సుబ్బారావు, టిడిపి యువ నాయకులు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య యువజన విభాగాల ఉపాధ్యక్షులు మెంటా నరసింహారావు, టిడిపి సీనియర్ నాయకులు ఉప్పలపాటి హరిబాబు లు బండ్ల నారాయణను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## దివ్యాంగ విద్యార్థి విక్రాంతరెడ్డికి పరుగు పందెంలో గోల్డ్ మెడల్




పులిచెర్ల,ఏప్రిల్ 21 ,(నేటి శుభోదయ):- రొంపిచర్ల మోడల్ స్కూల్ దివ్యాంగ విద్యార్థి విక్రాంతరెడ్డి 50 మీటర్ల పరుగు పందెంలో రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించాడు తూర్పుగోదావరి జిల్లా ఏలూరులో జరిగిన సమగ్ర శిక్ష పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల క్రీడా పోటీల్లో విక్రాంతరెడ్డి గోల్డ్ మెడల్ సాధించాడు. విక్రాంత్ రెడ్డి రొంపిచర్ల బాలుర హాస్టల్లో ఉంటూ ఏపీ మోడల్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడు విక్రాంత్ రెడ్డికి రొంపిచర్ల భవిత స్కూల్ శిక్షణ ఇస్తున్నారు గోల్డ్ మెడల్ సాధించిన దివ్యాంగ విద్యార్థి విక్రాంత్ రెడ్డిని భవిత పాఠశాల ఉపాధ్యాయురాలు అమ్ములు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సరళ, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఆరుగాలం కష్టపడ్డ రైతును అగ్రభాగానా నిలుపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### పలు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని, ఏప్రిల్ -21(నేటి శుభోదయ దినపత్రిక ): ఆరుగాలం కష్టపడి పంట సాగుచేసిన రైతును అగ్రభాగాన నిలుపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బిట్టుపల్లి, గద్దలపల్లి, గోపాల్ పూర్, చిన్న ఓదాల గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలతో పాటు దేశానికి అన్నం పెట్టే రైతన్న కోసం దేశం గర్వించే రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు క్వింటాల్ కు రూ.500బోనస్, రూ.2 లక్షల రుణమాఫీ లాంటి తదితర పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి ఇబ్బంది పడకుండా ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని రైతులు అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్లు రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, నాయకులు అక్కపాక సదయ్య, చంద్రు రాజమల్లు, దొరగొల్ల శ్రీనివాస్, నాగుల రాజయ్య, మేడ రాజయ్య, వేముల లక్ష్మయ్య, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## పలు సర్వే నెంబర్లలోని శ్రీ మదన వేణుగోపాలస్వామి ఆలయ భూములలో సర్వే నిర్వహించిన దేవాదాయ శాఖ అధికారులు






నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( పామూరు/ కనిగిరి): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని శ్రీ మదన వేణుగోపాలస్వామి, శ్రీ వల్లి సమేత భుజంగేశ్వర స్వామి ఆలయ భూములు సర్వేనెంబర్ లు 329/2,382/2,424/6, 429/1,409/1,406/1,360/4, 380/3,380/4,442/1,442/2, 442/3,439/5,39/6 లో ప్రవేట్ సర్వేయర్ తో డ్రోన్ సర్వే, 322/11,322/7,365/2 లో ప్రభుత్వ సర్వేయర్ తో సర్వే నిర్వహించిన దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి శ్రీ గిరిరాజు నరసింహబాబు మరియు దేవాదాయ శాఖ సిబ్బంది.

## సీతమ్మ తల్లితో శ్రీరామచంద్రుని కళ్యాణం



పులిచెర్ల,ఏప్రిల్ 21 ,(నేటి శుభోదయ):- మండలంలోని ఆవుల పెద్దిరెడ్డి గారి పల్లెలో రామాలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు వేద పండితులు సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించి కళ్యాణోత్సవం విశిష్ట గురించి భక్తులకు వివరించారు. ఉభయదారులుగా సర్పంచ్ కోదండయ్య. నాగమ్మ దంపతులు. వ్యవహరించారు.. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు.

## ఏమి రెడ్డి కుటుంబ సభ్యులు పేద కుటుంబానికి తోడ్పాటు



తలకొండపల్లి(**నేటి శుభోదయ**): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలో ఇటీవల తేదీ:-16/04/2025 రోజున చుక్కాపూర్ గ్రామానికి చెందిన కొప్పుకిష్టమ్మ మరణించడం జరిగింది.అంత్య క్రియల సమయంలో (కీర్తిశేషులు ఏమిరెడ్డి భారతమ్మ మాధవరెడ్డి, మరియు ఏమిరెడ్డి సుదర్శనమ్మ అల్వాల్ రెడ్డి) జ్ఞాపకార్థం వల్ల కుమారులు ఏమిరెడ్డి పాండురంగారెడ్డి (ఆర్ఎన్ఆర్ డెవలపర్స్) మరియు (గౌరీ జువెలర్స్) ఏమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తక్షణ సహాయం అంత్యక్రియల కోసం 5000/- రూపాయలు ఇవ్వడం జరిగింది.నేడు మరోసారి వారి కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితిని గమనించి సోమవారం 25000/-రూపాయలను కొప్పు కిష్టయ్యకు, వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్వయంగా ఏమి రెడ్డి పాండురంగారెడ్డి విచ్చేసి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, మనో ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది! ఇట్టి కార్యక్రమంలో ఏమి రెడ్డి పాండురంగారెడ్డితో పాటు, ఏమి రెడ్డి రంగారెడ్డి, ఏమిరెడ్డి మధుసూదన్ రెడ్డి, స్థానిక నాయకులు మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య, దిశ రిపోర్టర్ చంద్రకుమార్, కడారి పర్వతాలు, కడారి యాదయ్య, కొప్పు మల్లేష్, కొప్పు యాదయ్య, కొప్పు బాలేష్, మృతురాలి భర్త కొప్పు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జరుగుతున్న ఓపెన్ స్కూల్ పరీక్షలు

### జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్- 21 (నేటిశుభోదయ దినపత్రిక): పెద్దపల్లి జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ ఎస్.ఎస్.సి - ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్స్ లలో ఓపెన్ స్కూల్ ఎస్.ఎస్.సి - ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయని , ఎస్.ఎస్.సి కు 1 పరీక్షా కేంద్రం, ఇంటర్మీడియట్ కు 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 4 సెంటర్లను సందర్శించారని తెలిపారు. 10వ తరగతి పరీక్షకు 286 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 251 మంది విద్యార్థులు హాజరయ్యారని, ఇంటర్ పరీక్షకు 621 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 562 మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, మాల్ ప్రాక్టీస్ జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి ప్రకటనలో పేర్కొన్నారు.

## గుడివాడ సహకార విభాగ ఇంచార్జ్ అధికారిగా దాసరి అలంకార్




గుడివాడ ఏప్రిల్ 21 ( అజయ్ నారగాని నేటి శుభోదయ): గుడివాడ సహకార విభాగ ( డి. ఆర్) ఇంచార్జ్ అధికారిగా దాసరి అలంకార్ సోమవారం పదవి భాద్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న విభాగ అధికారి సెలవు పై వెళ్లారు. కార్యాలయంలో రిజిస్ట్రార్ గా పనిచేస్తున్న దాసరి అలంకార్ ఇంచార్జ్ బాధ్యతలు చేపట్టారు. వల్లూరుపాలెం, దేవరపల్లి, భద్రిరాజుపాలెం సంఘాల సీఈఓలు అలంకార్ ను అభినందించారు.

## తాగునీరు సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి ఆదేశం

### పలు కాలనీలలో పర్యటించి సమస్యలను పరిశీలించిన అధికారులు



యాడికి ఏప్రిల్ 21 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సోమవారం ఉదయం యాడికి పట్టణంలో కొన్ని కాలనీలలో తాగునీరు అందటం లేదని సమస్య పరిష్కరించాలని డి, ఈ రాంగోపాల్ రెడ్డి, క్లాస్ 1 కాంట్రాక్టర్ హరి నాథ్ రెడ్డి ని ఆదేశించారు.ఎమ్మెల్యే ఆదేశాలతో ఉదయం 5 గంటల నుండి రాంగోపాల్ రెడ్డి, హరినాథ్ రెడ్డి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, పట్టణ అధ్యక్షులు వెలిగండ్ల ఆదినారాయణ, పంచాయతీ వాటర్ మెన్ లు కాలనీలో కలియతిరిగి అప్పటికప్పుడే రాఘవేంద్ర కాలనీ, నారాయణ స్వామి కాలనీలకు నీళ్లు విడుదల చేసి స్థానికులతో మాట్లాడారు. చాలా రోజుల తర్వాత ఇలా కాలనీలలోకి అధికారులు నాయకులు వచ్చి, కాలనీవాసులను పలకరించడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటినుండి పగటిపూట మాత్రమే పైపులైన్లకు నీటిని వదులుతామన్నారు. రోజు మార్చి రోజు ప్రతి కాలనీకి నీళ్లు అందేటట్లు చూస్తామని స్థానిక ప్రజలకు తెలిపారు. వాటర్ మెన్లు కూడా సమన్వయంతో పనిచేసి అన్ని కాలనీలకు రోజు మార్చి రోజు నీళ్లు విడుదల చేయాలన్నారు.పనిచేయని వాటర్ మెన్లను ఎమ్మెల్యే ఆదేశాలతో తొలగిస్తామని ఈ సందర్భంగా వాటర్ మెన్ లను హెచ్చరించారు. పట్టణంలో ఎక్కడ నీటి సమస్య ఉన్న తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తామని డి ఈ తెలిపారు. కార్యక్రమంలో డీ ఈ రాంగోపాల్ రెడ్డి, క్లాస్ 1 కాంట్రాక్టర్ హరినాథ్ రెడ్డి, మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, పట్టణ అధ్యక్షులు వెలిగండ్ల ఆదినారాయణ పాల్గొన్నారు...

## రిసెప్షన్ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి



యాడికి ఏప్రిల్ 21 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండలం కేంద్రంలోని బుగ్గ రోడ్డులో గల తిరుమల తిరుపతి దేవస్థాన కల్యాణ మండపంలో ఎస్.వి సప్లయర్స్ ఓనర్ సఫారే నరేంద్ర మ్యారేజ్ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి మరియు రిసెప్షన్ వేడుకకు హాజరైన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు,టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, తాంద్ర విక్రమ్, మహమ్మద్ రఫీ,చికెన్ షాప్ వలి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోప్ మృతికి మోడీ సంతాపం



న్యూఢిల్లీ : పోప్ ఫ్రాన్సిస్ (88) కన్నుమూశారు. వాటికన్ సిటీలోని తన నివాసంలోనే ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన మృతికి భారత ప్రధాని మోడీ సంతాపం తెలిపారు. భారత ప్రజల పట్ల పోప్‌కి ఉన్న ప్రేమ ఎల్లప్పుడూ గుర్తుండిపోతుందని అని మోడీ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. వారిద్దరూ కలిసి దిగిన ఫొటోలను మోడీ షేర్ చేశారు. 'పోప్ మరణం నాకు తీవ్ర బాధను కలిగించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కాథలిక్ సమాజానికి నా హృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నాను. ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది కరుణ, వినయం ఆధ్యాత్మిక ధైర్యం యొక్క దీపస్తంభంగా ఉన్న పోప్ ఫ్రాన్సిస్‌ను ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారు. చిన్నప్పటి నుంచి ఆయన ప్రభువైన క్రీస్తు ఆదర్శాలను సాకారం చేసుకోవడానికి తనను తాను అంకితం చేసుకున్నారు. ఆయనతో కలిసి నేను కొన్ని సమావేశాల్లో పాల్గొన్నాను. సమ్మిళిత, సమగ్ర అభివృద్ధికి ఆయన నిబద్ధత నాకు ఎంతో ప్రేరణనిచ్చింది. భారత ప్రజల పట్ల ఆయనకున్న ప్రేమ ఎల్లప్పుడూ గుర్తుండిపోతుంది' అని మోడీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కాగా, ఇటలీలోని అపులియాలో జరిగిన జి7 శిఖరాగ్ర సమావేశానికి హాజరైన నరేంద్ర మోడీ.. పోప్ ఫ్రాన్సిస్‌ని కలిశారు. ఆ సందర్భంగా పోప్‌ని మోడీ హృదయపూర్వకంగా ఆలింగనం చేసుకున్నారు. వీరిద్దరూ కలిసి దిగిన ఫొటోలను మోడీ ఎక్స్‌లో షేర్ చేశారు.

## భాషా పోరాటం మాత్రమే కాదు.. జాతి పోరాటం కూడా : ఉదయనిధి స్టాలిన్



చెన్నై : కేంద్ర ప్రభుత్వం త్రిభాషా విద్యావిధానం పేరుతో తమిళనాడుపై హిందీని బలవంతంగా రుద్దుతోంది. ఈ విధానాన్ని ఆ రాష్ట్ర డిఎంకె ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తాజాగా తమిళనాడు ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ హిందీకి వ్యతిరేకంగా పోరాటం కేవలం భాషా పోరాటం మాత్రమే కాదు.. తమిళ సంస్కృతిని రక్షించడానికి కూడా ఒక జాతి పోరాటం. ఈ పోరాటం కొనసాగుతుంది అని స్టాలిన్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. కాగా, సోమవారం నందనం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎం. కరుణానిధి పేరిట 4.80 కోట్ల రూపాయలతో కొత్తగా నిర్మించిన ఆడిటోరియం ప్రారంభోత్సవ సభలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ 'పెరియార్, గ్రాండ్‌మాస్టర్ అన్నా, ముత్తమిళర్ కలైంజర్, ఇప్పటి మన ముఖ్యమంత్రి స్టాలిన్‌తో సహా హిందీకి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నారు అని అన్నారు. 1986లో హిందీకి వ్యతిరేకంగా కరుణానిధి చేసిన ప్రసంగం ఇప్పటికీ సముచితంగానే ఉంటుందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. 1956లో హిందీ వ్యతిరేకంగా విద్యార్థుల చేసిన నిరసనలే తమిళ సంస్కృతిని కాపాడాయి. నీట్, ఎన్ఇపి, త్రిభాషా విధానాలకు సంబంధించి వాటి వెనుక ఉన్న వ్యూహాలను విద్యార్జులు అర్థం చేసుకోవాలని స్టాలిన్ కోరారు.

## పోప్ ఫ్రాన్సిస్ మృతిపై వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి



తాడేపల్లి : క్రైస్తవ మతపెద్ద పోప్ ఫ్రాన్సిస్(88) కన్నుమూయడంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా సంతాపం తెలిపారు వైఎస్ జగన్. 'పోప్ మృతి చాలా బాధాకరం. కాథలిక్ చర్చి సమాజానికి ప్రభావవంతమైన వ్యక్తి. ఆయన లాటిన్ అమెరికా నుండి వచ్చిన మొదటి పోప్. శాంతి, కరుణ కోసం ప్రపంచ వ్యాప్త గొంతుకగా నిలిచిన నిజమైన మానవతావాది. పోప్ ఆత్మకు శాశ్వత శాంతి చేకూరాలని కోరుకుంటున్నా' అని వైఎస్ జగన్ సంతాపం వ్యక్తం చేశారు. కాగా క్రైస్తవ మతపెద్ద పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మృతి చెందారు.ఈస్టర్ సందర్భంగా నిన్న ఆయన పేరిట సందేశం వెలువడగా.. కొన్ని గంటలకే ఆయన మృతి చెందారని వీడియో సందేశం విడుదల చేయడం గమనార్హం. పోప్ ఫ్రాన్సిస్ అసలు పేరు జార్జ్ మారియో బెర్గోగ్లియో. అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్‌లో 1936 డిసెంబర్ 17న ఈయన జన్మించారు. 2013లో నాటి పోప్ బెనెడిక్ట్-16 రాజీనామా చేయడంతో ఫ్రాన్సిస్ కేథలిక్ చర్చి అధిపతి అయ్యారు. ఆ ఏడాది మార్చి 13న 266వ పోప్‌గా ఎన్నికయ్యారు. అమెరికా ఖండం నుంచి ఎన్నికైక తొలి పోప్‌గా ఈయనకంటూ ఓ గుర్తింపు ఉంది.

## అబిడ్స్ చౌరస్తాకు వస్తావా కేటీఆర్..? : ఈటల సవాల్



హైదరాబాద్: గత పదేళ్లలో తెలంగాణకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేసింది.. అదే తెలంగాణకు కేంద్రం చేసింది అనే దానిపై చర్చకు వస్తావా అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఎంపీ ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. అబిడ్స్ చౌరస్తాలో చర్చ పెట్టుకుందామా కేటీఆర్? అని ఈటల ప్రశ్నించారు. 'కాంగ్రెస్ నైజం దేశ వ్యాప్తంగా బట్టబయలైంది. మరొకవైపు కార్పొరేటర్లు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటేయొద్దని బీఆర్ఎస్ అప్రజాస్వామిక పిలుపునిచ్చింది. హైదరాబాద్ ప్రశాంతంగా ఉండాలంటే బీజేపీకి ఓటు వేయాలి. కేంద్ర నిధులతోనే హైదరాబాద్ అభివృద్ధి. మజ్లీస్, కాంగ్రెస్, బీఆర్ఎస్ లు కుటుంబ పార్టీలు. ముఖ్యమంత్రి గత విదేశీ పర్యటనలోనే లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. లక్షల కోట్ల పెట్టుబడులు ఎక్కడ కనపడటలేవు. ఉన్న ఉద్యోగాలు ఇక్కడ ఉడిపోతున్నాయి. కేసీఆర్ హయంలోనే మానవ సంబంధాలు దెబ్బతిన్నాయి. అంతకుముందు ఒక ఎమ్మెల్యే ఇంటికి ఇంకో ఎమ్మెల్యే వెళ్ళేవారు. ఇప్పుడు అది లేదు' అని ఈటల విమర్శించారు..

# ఒత్తిడితో సతమతమవుతున్నారా? ఈ ఫుడ్స్ ను డైట్ లో చేర్చుకోండి!





నేటి బిజీ లైఫ్ లో చాలామంది ఒత్తిడికి గురవుతున్నారు. ఇంటి బాధ్యతలు, ఉద్యోగ సమస్యలతో సంతోషానికి దూరమవుతున్నారు. తమకు తాముగా లేదా తమ కుటుంబాలకు సమయం ఇవ్వలేకపోతున్నారు. అటువంటి పరిస్థితిలో, ఒత్తిడికి గురికావడం సహజం. మీరు ఒత్తిడి లేని జీవితాన్ని గడపాలనుకుంటే, ముందుగా మీకోసం సమయం కేటాయించుకోవాలని అంటున్నారు నిపుణులు. ఒత్తిడిని జయించేందుకు వ్యాయామాలు, యోగా, ట్రిప్ లకు వెళ్లడం వల్ల మానసిక స్థితి మెరుగుపడుతుంది. ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడే ఆహార పదార్థాలను డైట్ లో చేర్చుకుంటే మానసిక ఆనందం పొందొచ్చంటున్నారు నిపుణులు.

డార్క్ చాక్లెట్

డార్క్ చాక్లెట్ తినడం వల్ల శరీరంలో హ్యాపీ హార్మోన్లు విడుదలవుతాయి. ఇది మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. ఇందులో ఒత్తిడిని ఎదుర్కోవడానికి సహాయపడే యాంటీఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. మీరు దీన్ని పరిమిత పరిమాణంలో మాత్రమే తినాలని గుర్తుంచుకోండి. డార్క్ చాక్లెట్ అధికంగా తినడం వల్ల మీ ఆరోగ్యానికి హాని కలుగుతుంది.

అరటిపండు

అరటిపండు సులభంగా జీర్ణమయ్యే పండు. అరటిపండ్లలో విటమిన్ బి6, పొటాషియం, ట్రిప్టోఫాన్ ఉంటాయి. ఇవి మనస్సును ప్రశాంతంగా ఉంచుతాయి. ఇది మానసిక స్థితిని మెరుగుపరిచే అనుభూతి-మంచి న్యూరోట్రాన్స్మిటర్లను పెంచుతుంది.

బాదం, వాల్‌నట్‌లు

గింజల్లో మంచి మొత్తంలో మెగ్నీషియం, ఆరోగ్య కరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. వాల్‌నట్స్ ముఖ్యంగా మానసిక ఆరోగ్యానికి మంచివి. మానసిక స్థితిని స్థిరంగా ఉంచడంలో సహాయ పడతాయి. మీరు ప్రతి ఉదయం ఈ డ్రై ఫ్రూట్స్ ఖచ్చితంగా తినాలి.

బ్లూబెర్రీ

బ్లూబెర్రీ అనేది యాంటీఆక్సిడెంట్లు కలిగిన పండు. ఇవి శరీరాన్ని హానికరమైన ఒత్తిడి నుంచి రక్షించడానికి పనిచేస్తాయి. దీనితో పాటు, సంతోషకరమైన హార్మోన్లు కూడా విడుదల వుతాయి. ఇది మీకు మంచి అనుభూతిని కలి గిస్తుంది.

గ్రీన్ టీ :

గ్రీన్ టీలో ఎల్-థియనిన్ పుష్కలంగా ఉంటుంది. ముఖ్యంగా మనసుకు విశ్రాంతినిస్తుంది. దీనితో పాటు, ఇది ఒత్తిడి ప్రభావాలను కూడా తగ్గిస్తుంది.

## ఎండలు మండుతున్నాయ్ గురూ.. ఈ జాగ్రత్తలు తప్పక పాటించండి, లేదంటే?



వేసవి ఉష్ణోగ్రతలు అమాంతం పెరుగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో 41 డిగ్రీలు దాటి నమోదవుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే ఎండకు బయటకు రావాలంటే జనం జంకుతున్నారు. తేమ శాతం తగ్గిపోవడంతో ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. వేడి తీవ్రత వడదెబ్బకు దారి తీసే ప్రమాదముంది. చాలామంది చల్లని పదార్థాలను తీసుకునేందుకు ఇష్టపడతారు.

ఎండాకాలంలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, శ్వాస సంబంధిత సమస్యలు ఉన్నవారు, శారీరక శ్రమ చేసే కార్మికులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. వడదెబ్బబారిన పడకుండా సాధ్యమైనంత వరకు నీడలో ఉండేలా చూసుకోవాలని, ఆహార నియమాలు, వస్త్రధారణ మార్పులు, శారీరక శ్రమను తగ్గించుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని చెబుతున్నారు. పారిశ్రామిక, ఆర్టీసీ, ఉపాధి, వ్యవసాయ, ఇతర రంగాల కార్మికులు ఎండ ప్రదేశాల్లో పని చేయాల్సి ఉంటుంది. వీరంతా శారీరక రక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పలుచని కాటన్ దుస్తులు ధరించాలి. సరైన భోజనం తీసుకుంటూ శక్తిని కాపాడుకోవాలి. ప్రొటీన్లు, ఐరన్, కాల్షియం కలిగిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి. మసాలాలు, చక్కెర, ఉప్పు తగ్గించాలి. శరీర నొప్పులను తగ్గించుకునేందుకు తగినంత విశ్రాంతి తీసుకోవడం, వ్యాయామాలు చేయడం మంచిది. అతి చల్లని పదార్థాలు తీసుకుంటే దుష్ప్రభావాలు తప్పవు. శరీర ఉష్ణోగ్రతలకు అనుగుణంగా వాటిని తీసుకోవాలి.

శీతల పానీయాలు, ఐస్‌క్రీములు తాత్కాలికంగా చల్లదనాన్ని కలిగించినా గొంతు ఇన్‌ఫెక్షన్లు, జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. చల్లదనాన్ని కలిగించే కొబ్బరి నీరు, మజ్జిగ, బత్తాయి, ద్రాక్ష పండ్ల రసాలు, అరటి పండ్లు ఆరోగ్యానికి శ్రేయస్కరం. వేసవిలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు ఆహారం, జీవన శైలిలో మార్పులు చేసుకోవాలి. పండ్లు, కూరగాయలు, తేలికపాటి ఆహారం తీసుకోవాలి. నిత్యం తగినంత నీరు తాగాలి. పొగ, మద్యం తాగడం వల్ల ఆరోగ్యంపై ప్రభావం ఉంటుంది. రక్తపోటు, మధుమేహం, గుండె, ఊపిరితిత్తుల సంబంధిత ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ నివారణ చర్యలు తీసుకోవాలి. ఒత్తిడిని తగ్గించుకునేందుకు ధ్యానం, యోగా అభ్యాసం చేయాలి. నిద్ర సరిపోయేలా చూసుకోవాలి. శ్వాస సంబంధిత బాధితుల్లో ధూళి, పొగ, రసాయనాల కారణంగా ఊపిరితిత్తులు బలహీనపడే ప్రమాదం ఉంది. బహిరంగ ప్రదేశాల్లో ఎక్కువ సమయం గడపకుండా జాగ్రత్తపడాలి.



## బీపీ(రక్తపోటు) కంట్రోల్‌లో ఉండాలంటే, రోజు ఆ పండు ఒక్కటి తింటే చాలట!



రోజు ఒక అరటిపండు తినడం వలన రక్తపోటును సులభంగా తగ్గించుకోవచ్చని పరిశోధనలో వెల్లడైంది. అధిక రక్తపోటు(బీపీ) సమస్యతో బాధపడేవారు పొటాషియం కంటెంట్ ఎక్కువగా ఉండే ఆహారపదార్థాలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే అరటి పండులో కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది. కొలెస్ట్రాల్‌ను కంట్రోల్ చేయడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచుతుంది కాబట్టి... గుండె సంరక్షణకు అరటి పండు ఎంతో దోహదం చేస్తుంది. ఇటీవలకాలంలో చాలా మంచి అధిక రక్తపోటు సమస్యతో బాధపడుతున్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. బీపీని కంట్రోల్‌లో ఉంచుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. రక్తపోటు సమస్య దీర్ఘకాలికంగా ఉన్నట్లయితే పలు రకాల ఆరోగ్య సమస్యలు రావచ్చు. టైమ్స్ ఆఫ్ ఇండియా కథనం ప్రకారం, అమెరికన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ పరిశోధనలో అరటి పండు తినడం వలన రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవచ్చని వెల్లడైంది. పొటాషియం ఎక్కువగా, సోడియం కంటెంట్ తక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం వలన రక్తపోటు తగ్గుతుందని ఈ అధ్యయనంలో వెల్లడైంది.

### రోజు ఒక్క అరటిపండుతో బీపీకి చెక్ !

రోజు ఒక్క అరటి పండు తింటే చాలు, రక్తపోటు నియంత్రణలో ఉంచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అరటి పండులో అధికంగా ఉన్నటువంటి పొటాషియం కంటెంట్ వలన బీపీ కంట్రోల్‌లో ఉంటుంది. ఒక సాధారణ సైజు అరటి పండులో సుమారుగా 400 నుంచి 450 గ్రాముల పొటాషియం కంటెంట్ ఉంటుంది. రోజులో శరీరానికి కావాల్సిన పొటాషియంలో ఇది 10 శాతం. అంతే కాదు రక్తపోటు పెరిగేందుకు కారణమయ్యే సోడియం కంటెంట్, అరటిపండులో చాలా తక్కువగా ఉంటుంది. ఇటీవల కాలంలో చాలా మంది రోజులో మనకు కావాల్సిన దానికంటే ఎక్కువ సోడియం కంటెంట్‌ను వివిధ రూపాల్లో తీసుకుంటున్నాం. ప్రాసెస్డ్ ఫుడ్, స్నాక్స్‌తో పలు రకాల ఆహార పదార్థలలో సోడియం కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీని వలన రక్తపోటు పెరుగుతుంది.

అరటి పండులో ఉన్నటువంటి పొటాషియం కంటెంట్ వలన మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడకుండా ఉంచడంలో అరటిపండ్లు ఎంతో దోహదం చేస్తాయి. పొటాషియం కంటెంట్ అధికంగా ఉండే ఫుడ్ తీసుకోవడం వలన శరీరంలో సోడియం కంటెంట్ తగ్గుతుంది.

### అరటి పండులోని పోషకాలు ఇవే !

అరటి పండులో పొటాషియం కంటెంట్ మాత్రమే కాదు, ఇతర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. కరిగే ఫైబర్ అధిక రక్తపోటును నియంత్రణలో ఉంచడంలో సహాయ పడుతుంది. చెడు కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంచుతుంది. మెగ్నీషియం మరియు ఇతర ఖనిజాలు సమృద్ధిగా ఉండటం వలన రక్తపోటు తగ్గుతుంది. ఇన్‌ఫ్లేమేషన్ తగ్గి, గుండె పనితీరు మెరుగ వుతుంది. ఒత్తిడిని నియంత్రణలో ఉంచ దంలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది.

## వేసవిలో బొప్పాయి ఎక్కువగా తినడం హానికరమా?

: వేసవిలో అధిక ఉష్ణోగ్రతల ప్రభావం వల్ల శరీరం త్వరగా డీహైడ్రేషన్కు గురవుతుంది. మన శరీరం అధికశాతం నీటితోనే ఉంటుంది. శరీరానికి హైడ్రేషన్ను మెరుగుపరిచే ఆహారం తీసుకోవడం అత్యవసరం. బొప్పాయి అద్భుతమైన ఎంపిక. ఇందులో సహజమైన చక్కెర, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, ముఖ్యంగా పపైన్ అనే సహజ ఎంజైమ్ సమృద్ధిగా ఉండటం వల్ల ఇది కడుపుకు హాయిగా ఉండే పండ్లలో ఒకటి. వేసవిలో వేడి, కారంగా ఉన్న ఆహారం జీర్ణక్రియను బాగా ప్రభావితం చేస్తుంది.

చర్మానికి సహజ రక్షణ..

అలాంటి సమయంలో బొప్పాయి తీసుకోవడం వల్ల కడుపులో మంట తగ్గిపోతుంది. పపైన్ జీర్ణక్రియలో ముఖ్యమైన పాత్ర పోషిస్తూ ప్రోటీన్లను సులభంగా విడదీసేందుకు సహాయపడుతుంది. ఇది కడుపులో ముదురు పిండాలను తొలగించడంలో ఉపయోగపడుతుంది. అలాగే ఒక కప్పు బొప్పాయిలో విటమిన్ C మోతాదు రోజువారీ అవసరాన్ని మించి ఉంటుంది. ఇది శరీర రోగనిరోధక వ్యవస్థను శక్తివంతం చేయడంలో తోడ్పడుతుంది.





వేసవిలో ఎక్కువసేపు బాహ్య ప్రదేశాల్లో గడిపే మనుషులకు UV కిరణాల ప్రభావం వల్ల చర్మం బాగా ప్రభావితమవుతుంది. బొప్పాయిలో ఉండే బీటా-కెరోటిన్, విటమిన్ C వంటి పోషకాలు చర్మానికి సహజ రక్షణ కలిగిస్తాయి.

బాలుడితో యజమాని హెూమో సెక్స్.. ఆ భయంతో ముక్కలుగా నరికి, షాపులోనే పాతిపెట్టి!

దీన్ని ముఖానికి అప్లై చేసినా చర్మంపై తాజాగా మెరుపు కనిపిస్తుంది. ఇది సహజ తీపి ఉండే పండు అయినప్పటికీ ఇందులో కేలరీలు తక్కువగా ఉండడం వల్ల బరువు పెరగకుండా ఆరోగ్యకరంగా తినవచ్చు. బొప్పాయిని పుదీనా, పెరుగు, లేదా దోసకాయతో కలిపి తినడం మరింత శీతలతను కలిగిస్తుంది. వేసవిలో ఖాళీ కడుపుతో బొప్పాయి తింటే శరీరాన్ని చల్లబరుస్తుంది. ఇది తక్కువ ఖర్చుతో లభించే పోషకాలతో నిండి ఉండే పండు కావడం వల్ల ప్రతి ఒక్కరి ఆహారంలో భాగం కావాలి. రోజులో ఒక్కసారైనా బొప్పాయిని తీసుకుంటే వేసవిని ఆరోగ్యంగా ఎదుర్కోవచ్చు.

## ఫీచర్లు అంటే ఇలా ఉండాలి.. కొత్త మోటోరోలా ఫోన్ వచ్చేస్తోంది.. లాంచ్‌కు ముందే భారీ అంచనాలు..!




: ప్రముఖ మొబైల్ బ్రాండ్ మోటరోలా తన తదుపరి లాంచ్ ఈవెంట్‌లో కొత్త మోటరోలా ఎడ్జ్ 60 సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లను ఆవిష్కరించనుంది. ఏప్రిల్ 24న జరగనున్న ఈ ఈవెంట్‌కు Motorola Razr 60 సిరీస్‌లోని అనేక స్మార్ట్‌ఫోన్‌లు రాబోతున్నాయి. అంతకుముందు, ఒక టెక్ వీరుడు Motorola Razr 60 స్మార్ట్‌ఫోన్ ముఖ్యమైన ఫీచర్లను వెల్లడించారు. ఇది మోటరోలా ఎడ్జ్ 60 స్మార్ట్‌ఫోన్ ప్రియులలో ఉత్సుకతను రేకెత్తించింది. లీకైన సమాచారం ప్రకారం, మోటరోలా ఎడ్జ్ 60 స్మార్ట్‌ఫోన్ 120Hz రిఫ్రెష్ రేట్‌తో 6.7-అంగుళాల pOLED డిస్‌ప్లేను కలిగి ఉంటుందని చెబుతున్నారు.దీనితో పాటు, ఇది ఆండ్రాయిడ్ 15 ఆపరేటింగ్ సిస్టమ్‌పై రన్ అవుతుందని, వినియోగదారులకు అత్యాధునిక సాఫ్ట్‌వేర్ అనుభవాన్ని అందిస్తుందని భావిస్తున్నారు. కెమెరా విభాగంలో, ఈ మోటరోలా ఎడ్జ్ 60 స్మార్ట్‌ఫోన్‌లో 50-మెగాపిక్సెల్ వెనుక కెమెరా, అలాగే హై క్వాలిటీ సెల్ఫీల కోసం 50-మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరా ఉండవచ్చని అంచనా. దీర్ఘకాలిక బ్యాటరీ జీవితకాలం కోసం, ఈ స్మార్ట్‌ఫోన్ 5,200mAh సామర్థ్యం గల బ్యాటరీని ప్యాక్ చేస్తుందని భావిస్తున్నారు. లీకైన ఫోటోల ప్రకారం.. మోటరోలా ఎడ్జ్ 60 దాని ముందున్న మోటరోలా ఎడ్జ్ 50 మాదిరిగానే ఉండవచ్చని అంచనాలు చెబుతున్నాయి. వెనుక ఉన్న కెమెరా మాడ్యూల్స్ ఒకే పరిమాణంలో ఉంటాయి. డిజైన్‌లో స్థిరత్వం ఉంది. లీకైన చిత్రాల ప్రకారం, ఈ ఫోన్ 68W ఛార్జర్, USB కేబుల్, బాక్స్‌లో ఫోన్ కవర్‌తో రావచ్చు. ఈ స్మార్ట్‌ఫోన్ మే 2024లో మీడియాటెక్ ప్రవేశపెట్టిన డైమెన్సిటీ 7300 సిస్టమ్ ఆన్‌చిప్‌పై రన్ అవుతుందని భావిస్తున్నారు. 12జీబీ వరకు ర్యామ్, 512జీబీ ఇంటర్నల్ స్టోరేజ్ ఉండే అవకాశం ఉంది.మోటరోలా ఎడ్జ్ 60 స్మార్ట్‌ఫోన్‌లో 6.7-అంగుళాల 1.5K pOLED స్క్రీన్ ఉంటుందని భావిస్తున్నారు. హ్యాండ్‌సెట్ కర్వ్‌డ్ డిస్‌ప్లేతో వచ్చే అవకాశం ఉంది. ఇది వీక్షణ అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తుంది. సాఫ్ట్‌వేర్ విభాగంలో, ఈ హ్యాండ్‌సెట్ నేరుగా ఆండ్రాయిడ్ 15తో విడుదలవుతుందని భావిస్తున్నారు. మోటరోలా ఎడ్జ్ 60 వెనుక భాగంలో 50-మెగాపిక్సెల్ మెయిన్ కెమెరా ఉంటుంది, ఇందులో సోనీ లైటియా 700C సెన్సార్ ఉంటుందని అంచనాలు చెబుతున్నాయి. ఇతర వెనుక కెమెరాల గురించి ఇంకా ఎటువంటి సమాచారం అందుబాటులో లేదు.ముందు భాగంలో, సెల్ఫీలు, వీడియో కాల్స్ కోసం 50-మెగాపిక్సెల్ కెమెరా ఉంటుందని చెబుతున్నారు. బ్యాటరీ గురించి మాట్లాడుకుంటే, మోటరోలా తన రాబోయే ఎడ్జ్ 60 హ్యాండ్‌సెట్‌ను 5,200mAh సామర్థ్యం గల బ్యాటరీతో లాంచ్ చేయనుంది. ఈ ఫోన్‌లో 68W ఫాస్ట్ ఛార్జర్ ఉంటుంది, ఇది బ్యాటరీని త్వరగా ఛార్జ్ చేయడానికి సహాయపడుతుంది. MIL-STD 810H సర్టిఫికేషన్‌ను కూడా కలిగి ఉంటుందని సూచిస్తున్నాయి. ఈ హ్యాండ్‌సెట్‌ల గురించి మరిన్ని అధికారిక సమాచారం కోసం మనం ఏప్రిల్ 24 వరకు వేచి ఉండాలి.

## ఆల్‌టైమ్ రికార్డు... గరిష్ట స్థాయికి బంగారం ధరలు

: భారతీయులకు బంగారం అంటే కాస్తా మోజు ఎక్కువే. వారు ఎంత అందంగా ఉన్నా బంగారు నగదు ధరిస్తే తప్ప తృప్తిపడరు. అందుకే పండుగలు, శుభకార్యాలు తదితర వేడుకల్లో బంగారు నగలతో దర్శనమివ్వడానికే మొగ్గు చూపుతారు. నగలు ధరిస్తే వారి అందం మరింత రెట్టింపు అవుతుందని వారు భావిస్తుంటారు. అయితే నేడు బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి, పలు కారణాలతో పాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న పలు నిర్ణయాల కూడా బంగారం ధరలు పెరగడానికి కారణమయ్యాయి. అంతర్జాతీయంగా తీవ్ర అనిశ్చితి నేపథ్యంలో బంగారానికి డిమాండ్ పెరిగింది. ఇన్వెస్టర్లు ఇటువైపు మొగ్గుచూపుతున్నారు. ఈ క్రమంలోనే ధరలు భారీగా పెరుగుతున్నాయి.ఈ ఎఫెక్ట్ కేవలం భారత్ మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పసిడి ధరలపై పడుతుంది. ఈ క్రమంలోనే తాజాగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న గోల్డ్ రేట్లు ఆల్టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ప్రపంచ మార్కెట్ల ప్రకారం చూస్తే ప్రస్తుతం పసిడికి మంచి రోజులు వచ్చినట్టుగా అనిపిస్తుంది. ఎందుకంటే వీటి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదు. ఈ క్రమంలోనే నేడు (ఏప్రిల్ 21న) స్పాట్ గోల్డ్ ధర ఒక్కసారిగా 1.7% ఎగబాకి ఔన్సు %వి%3,383.87 స్థాయికి చేరుకుంది. దీనికి ముందు సెషన్లో %వి%3,384 ఆల్టైమ్ గరిష్ట స్థాయిని తాకింది. పసిడి ధరలు పెరిగిన నేపథ్యంలో దీనిపై పెట్టుబడులు చేసిన ఇన్వెస్టర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కానీ పసిడిని కొనుగోలు చేయాలని చూస్తున్న వారికి మాత్రం ఈ రేట్లు షాక్ ఇస్తున్నాయి.

మహిళా కమిషన్ లాగే.. పురుషులకు ప్రత్యేక కమిషన్ కావాలని డిమాండ్

ఈ బంగారం పెరుగుదల ప్రభావం భారతదేశం మీద కూడా పడింది. ఈ క్రమంలో ఏప్రిల్ 21న సోమవారం రోజు భారతదేశంలో బంగారం ధరలు కూడా పంజుకున్నాయి. గుడ్రిటర్న్స్ డేటా ప్రకారం, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఇప్పుడు రూ.9,8350కి చేరుకుంది. ఇంకా ఇలానే వృద్ధి కొనసాగితే బంగారం కొనాలనుకున్నవాళ్లు ఇంకొంత ఆలస్యం చేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు ఈ ధరలు ఈ వారంలో లక్ష రూపాయల స్థాయికి చేరుకునే ఛాన్స్ ఉందని మార్కెట్ వర్గాలు అంటున్నాయి.







# సినిమా చిత్రం

## హిట్ 3 కలెక్షన్స్ పెంచే దిశగా నాని యాత్రలు!




నేచురల్ స్టార్ నాని హీరోగా నటించిన మోస్ట్ అవైటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ "హిట్ 3" ఇప్పుడు ఫుల్ బజ్‌తో దూసుకుపోతోంది. శైలేష్ కొలను దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం "హిట్ యూనివర్స్" లో మూడవ పార్ట్‌గా రాబోతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచాయి. నాని పాత్ర వేరే లెవెల్ లో ఉండబోతుందన్న టాక్ స్పష్టంగా వినిపిస్తోంది. ఆయన కనిపించే యాంగ్రీ లుక్, యాక్షన్ బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ అన్నీ ప్రేక్షకుల్లో ఇంటెన్స్ థ్రిల్లింగ్ అంచనాలను రేపాయి. ఇటీవల హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోలో ఏర్పాటు చేసిన స్పెషల్ పబ్లిసిటీ సెట్, అక్కడ జరిపిన ప్రమోషన్ ఇంటర్వ్యూలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యాయి. వయొలెన్స్ థీమ్ ఆధారంగా తెరకెక్కిన సినిమా కోసం అదే స్థాయిలో వయొలెంట్ ప్రమోషన్స్ కూడా హైలెట్ చేస్తున్నారు. ఈ నెల 27న తిరుపతిలో గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ జరగబోతోంది. ఆ రోజు నానికి ఎదురెళ్లే రెస్పాన్స్ చూడాల్సిందే. అయితే మేకర్స్ దీన్ని పాన్ ఇండియా రేంజ్ లో ప్రమోట్ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

దేశవ్యాప్తంగా పలు ప్రధాన నగరాల్లో ప్రమోషన్ ఈవెంట్లు జరపాలని ప్లాన్ చేస్తున్నారు. ఇక అంతర్జాతీయంగా కూడా హిట్ 3 సినిమా పట్టు సంపాదించాలనే ఉద్దేశంతో నాని ఒక స్పెషల్ స్టెప్ వేశాడు. సినిమాకు రిలీజ్ ముందు నుంచే ప్రమోషన్ ప్రారంభించిన నాని, ఈసారి అమెరికా టూర్ కు బయలుదేరుతున్నాడు. "హిట్ 3" విడుదలైన తర్వాత నాని USA లోని పలు ప్రధాన నగరాల్లో అభిమానులను కలవబోతున్నారు. ప్రీమియర్ షోలు, ఫ్యాన్ మీట్ ఈవెంట్లు, మీడియా ఇంటరాక్షన్లు నిర్వహించబోతున్నారు. ఇప్పటికే అమెరికాలో నానికి మంచి క్రేజ్ ఉంది. హాయ్ నన్నా, శ్యామ్ సింగ రాయ్, దసరా, సరిపోదా శనివారం వంటి సినిమాలు అక్కడ సూపర్ హిట్ కావడంతో, ఇప్పుడు 'హిట్ 3'కి అక్కడి ప్రేక్షకుల నుంచి బిగ్ రిస్పాన్స్ వచ్చే అవకాశం ఉంది. వాల్ పోస్టర్ సినిమా బ్యానర్‌పై రూపొందిన ఈ చిత్రం మే 1న విడుదల కాబోతోంది. నాని ఈసారి దేశవిదేశాల్లో అందర్నీ పలకరిస్తూ కలెక్షన్లను మరింతగా పెంచే ప్రయత్నంలో ఉన్నాడు. ఈ అంచనాలన్నింటినీ సినిమాతో నెరవేర్చగలడా? ఈ ప్రమోషన్లు ఎంత వరకూ కలెక్షన్లపై ప్రభావం చూపిస్తాయో త్వరలో తెలుస్తుంది.

## 2026 సంక్రాంతిని టార్గెట్ చేసిన బాలయ్య




2026 నందమూరి బాలకృష్ణ - బోయపాటి శ్రీను - అఖండ - తో హ్యాట్రిక్ హిట్‌ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. - సింహ - తో మొదలైన వీరి కాంబినేషన్ వరుస విజయాల్ని సొంతం చేసుకుంటూ సక్సెస్ ఫుల్‌గా కనసాగుతోంది. 2023లో భారీ డిజాస్టర్‌ని ఎదుర్కొన్న బోయపాటి మళ్లీ సక్సెస్ కోసం బాలయ్యే నమ్ముకున్నాడు. ప్రస్తుతం బాలకృష్ణతో బ్లాక్‌బస్టర్ మూవీ - అఖండ - కు సీక్వెల్‌గా ఓ భారీ మూవీకి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. - అఖండ తాండవం - పేరుతో రూపొందుతున్న ఈ మూవీని 14 ప్లస్‌రీల్స్ బ్యానర్‌పై గోపీచంద్ ఆచంట, రామ్ ఆచంట నిర్మిస్తున్నారు.ప్రగ్యా జైస్వాల్, సంయుక్తమీనన్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. బాలయ్య డ్యుయెల్ రల్‌లో నటిస్తున్నారు. ఇందులోనూ అఘోరగా కనిపించి శివతాండవం చేయబోతున్నారట. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ అంచనాల్ని దృష్టిలో పెట్టుకున్న మేకర్స్ ఈ మూవీని సెప్టెంబర్ 25న విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే ఆ డేట్ ని మాత్రం అఖండ 2%-% రిలీజ్ అయ్యే అవకాశం లేదని తెలుస్తోంది. దీనికి కారణం వీఎఫ్ ఎక్స్ అని తెలుస్తోంది. అనుకున్న సమయానికి వీఎఫ్ ఎక్స్ వర్క్ పూర్తి అయ్యే అవకాశం లేకపోవడంతో టీమ్ ఈ మూవీ రిలీజ్‌ని సెప్టెంబర్ 25 నుంచి వచ్చే ఏడాది సంక్రాంతికి పోస్ట్ పోన్ చేసినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమా షూటింగ్ సమయంలో బాలయ్యకు బోయపాటికి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయని ప్రచారం జరగడం, దానిక ఇపై టీమ్ క్లారిటీ ఇవ్వడం తెలిసిందే. తమన్ సంగీతం అందిస్తున్న ఈ మూవీపై భారీ అంచనాలున్నాయి. తమన్ నేపథ్య సంగీతం - అఖండ - కు హైలైట్ కావడం, సినిమా విజయంలో భాగం కావడంతో పార్ట్ 2కు కూడా తమన్ కీలకంగా మారే అవకాశ ఉందని ఇన్ సైడ్ టాక్.



## 'రామాయణ' కోసం సెంటిమెంట్ ఫాలోఅవుతున్న యష్




చాలా వరకు పౌరాణిక సినిమాల్లో నటించే సమయంలో రెగ్యులర్ సినిమాలకు భిన్నంగా మన నటులు నియమ నిబంధనలు పాటించేవారు. ఈ విషయంలో అన్నగారు ఎన్టీఆర్ చాలా మందికి ఆదర్శంగా నిలిచారు. ఆయన నటించిన పౌరాణిక సినిమాల సమయంలో పాత్రని బట్టి నియమనిబంధనలు పాటించడం ఆనవాయితీగా పెట్టుకున్న విషయం తెలిసిందే. ఆ సెంటిమెంట్‌ని కొంత మంది పాటిస్తున్నా కొంత మంది మాత్రం పాటించిన దాఖలాలు మనం ఎక్కడా చూడలేదు. అయితే తొలి సారి రావణుడి పాత్ర కోసం కన్నడ స్టార్ యష్ ఆనాటి సెంటిమెంట్‌ని పాటిస్తుండటం విశేషం. - ఒక్కటైన ముద్దుగుమ్మలు - కేజీఎఫ్ - సిరీస్ సినిమాలతో దేశ వ్యాప్తంగా పాపులారిటీని సొంతం చేసుకున్న క్రేజీ స్టార్ యష్. ఈ సినిమాలతో కన్నడ ఇండస్ట్రీ వైపు యావత్ భారతం ఆశ్చంతో చూసేలా చేసిన యష్ మరోసారి అదే ప్రయత్నం చేస్తున్నారు. - కేజీఎఫ్ చాప్టర్ 2 - తరువాత యష్ ఏ సినిమాతో ప్రేక్షకుల ముందెఉకు రాబోతున్నాడు? మళ్లీ - కేజీఎఫ్ చాప్టర్ 3 - తోనే ప్రేక్షకుల్ని పలకరిస్తాడా? అనే చర్చ జరిగింది. అయితే ఫైనల్‌గా లేడీ డైరెక్టర్‌తో -టాక్సిక్ - మూవీకి శ్రీకారం చుట్టిన యష్ అదే జోష్‌తో మరో మహత్తర సినిమాకు పూనుకున్నారు. అదే - రామాయణ -. ఇప్పటి వరకు ఎన్నో సార్లు ఎంతో మంది ప్రముఖ నటీనటులు నటించిన కథని నేటి సాంకేతికతను జోడించి హాలీవుడ్ సినిమాలకు ఏమాత్రం తీసిపోని స్థాయిలో తెరపైకి తీసుకొస్తున్నారు. - దంగల్ -% ఫేమ్ నితీష్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. రెండు భాగాలుగా రూపొందుతున్న ఈ భారీ మూవీని తన స్నరేహితుడితో కలిసి యష్ నిర్మిస్తున్నారు. రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి సీతారాములుగా నటిస్తుండగా రావణ బ్రహ్మ పాత్రలో యష్ నటిస్తున్నారు. బాబిడియోల్ హనుమంతుడిగా కనిపించనున్న ఈ మూవీ ఫస్ట్ పార్ట్ షూటింగ్ దాదాపుగా చివరి దశకు చేరు కుంది. త్వరలో కీలక ఘట్టాల షూటింగ్ ప్రారంభం కాబోతోంది. ఇందు కోసం సెట్‌లోకి యష్ అడుగు పెడు తున్నారు. ఈ సందర్భంగా తాను పోషించేది రావణ బ్రహ్ క్యారెక్టరే అయినా యష్ మాత్రం అనాదిగా వస్తున్న సెంటిమెంట్‌ని ఫాలో అవుతుండటం విశేషం. త్వరలో సెట్‌లోకి అడుగుపెట్టబోతున్న యష్ ఈ మూవీ కోసం ఉజ్జయని మహాకాళేశ్వర్ టెంపుల్‌లో తాజాగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనికి సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

## మళ్లీ వార్తల్లో నిలిచిన రూ.1900 కోట్ల రొమాంటిక్ మూవీ




2023లో వచ్చిన అమెరికన్ రొమాంటిక్ కామెడీ మూవీ 'ఎనీ వన్ బట్ యు' వరల్డ్ బాక్సాఫీస్ వద్ద దాదాపుగా రూ.1900 కోట్ల వసూళ్లు నమోదు చేసింది. ఏడాది పాటు ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో సందడి చేసిన ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీలో సందడి చేస్తోంది. సాధారణంగా సినిమాలు ఒకే ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతూ ఉంటాయి. కానీ ఈ సినిమా మాత్రం అమెజాన్, జీ5, నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అయింది. రెంటల్ విధానంలో ఈ సినిమాను ప్రేక్షకులకు అందుబాటులో ఉంచారు. ఇటీవలే నెట్‌ఫ్లిక్స్‌తో ఒప్పందం ముగియడంతో అందులో నుంచి సినిమాను తొలగించారు. నెట్‌ఫ్లిక్స్ నుంచి తొలగించిన వెంటనే సోనీ లివ్ ద్వారా ఈ సినిమా స్ట్రీమింగ్ మొదలు పెట్టారు. ఇన్ని రోజులు రెంటల్ విధానం ద్వారా మాత్రమే స్ట్రీమింగ్ అవుతూ వచ్చిన ఈ సినిమా ఎట్టకేలకు ఫ్రీగా అందుబాటులోకి వచ్చింది. సోనీ పిక్చర్స్ వారు ఈ సినిమాను విడుదల చేశారు. ఇప్పుడు సోనీ లివ్‌లో ఉచితంగా స్ట్రీమింగ్‌కు ఉంచారు. విడుదలైన ఏడాదిన్నర తర్వాత సినిమా ఓటీటీలో ఫ్రీగా చూసే అవకాశం దక్కడంతో పెద్ద ఎత్తున ప్రేక్షకులు ఇప్పుడు స్ట్రీమింగ్ చేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా ఓ రేంజ్‌లో ఆధరణ దక్కించుకుంది. రొమాంటిక్ కామెడీ డ్రామాలకు ఎప్పుడూ మంచి స్పందన లభిస్తూ ఉంటుంది. ఈ సినిమాకు సైతం ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ దక్కడంతో ఓటీటీలో ఉచితంగా అందుబాటులో ఉంచారు. అమెజాన్ ప్రైమ్, జీ5 లో ఇప్పటికీ రెంటల్ విధానంలోనే ఈ సినిమా అందుబాటులో ఉంది. కనుక ఈ సినిమాను సోనీ లివ్‌లో ఉచితంగా చూసేందుకు ఇప్పుడు ప్రేక్షకులు ఎగబడుతున్నారు. అప్పట్లో దాదాపుగా రూ.1900 కోట్ల వసూళ్లు నమోదు చేసిన ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ ప్రారంభం అయిన తర్వాత రూ.100 కోట్లకు మించి రెంటల్ విధానం ద్వారా దక్కించుకుని ఉంటుందని టాక్. ప్రపంచ వ్యాప్తంగా సోనీ లివ్ ద్వారా ఎనీ వన్ బట్ యు సినిమాను చూస్తున్న వారి సంఖ్య భారీగా ఉంది. ఒక సినిమా థియేట్రికల్ రిలీజ్ అయ్యి ఏడాదిన్నర తర్వాత ఈ స్థాయిలో స్పందన దక్కించుకోవడం ఇదే ప్రథమం అంటూ పలువురు విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

సిడ్నీ స్వీనీ, గ్లెన్ పావెల్ జంటగా నటించిన ఈ సినిమాలో అలెగ్జెండ్రా షిప్, గాటా, హాడ్లీ రాబిన్సన్, మిచెల్ హర్డ్, డెర్మోట్ ముల్రోనీ, డారెన్ బార్నెట్, బ్రయాన్ బ్రౌన్, రాచెల్ గ్రిఫిత్స్‌లు ముఖ్య పాత్రలో నటించారు. విల్ గ్లక్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను 2023 డిసెంబర్‌లో నటించారు. విల్ గ్లక్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను 2023 డి 22న ప్రపంచ వ్యక్తంగా విడుదల చేశారు.

డేటింగ్‌కు వెళ్లి విడిపోయిన జంట ఒక పెళ్లిలో మళ్లీ కలుస్తారు. ఆ సమయంలో జరిగిన సంఘటనలు ఏంటి, ఆ సంఘటనల కారణంగా ఇద్దరి నిర్ణయాల్లో ఏమైనా మార్పు వచ్చిందా అనేది కామెడీతో పాటు, రొమాంటిక్ స్క్రీన్‌ప్లేతో సాగిన ఈ కథ యూత్ ఆడియన్స్‌కి మంచి కిక్ ఇస్తుంది. నిండా రెండు గంటలు లేని ఈ సినిమా వినోదాన్ని కావాల్సినంత అందిస్తుంది.

## ఎర్ర చీర కట్టులో సంయుక్త





మలయాళ సినిమా పాప్‌కార్న్‌తో దాదాపు దశాబ్ద కాలం క్రితం సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ సంయుక్త మీనన్. వరుసగా మలయాళ సినిమాలు చేస్తూ వచ్చిన ఈమెకు 2018లో కలరి అనే తమిళ సినిమాలో నటించే అవకాశం దక్కింది. అత్యధిక మలయాళ సినిమాల్లో నటించిన సంయుక్త మీనన్ ఆ తర్వాత తమిళ్‌లో ఎక్కువ సినిమాల్లో నటించింది. ఈ అమ్మడు తెలుగు ప్రేక్షకులకు కూడా పలు సినిమాలతో సుపరిచితురాలు అయింది. తెలుగులో ఈమె భీమ్లా నాయక్ సినిమాలో ముఖ్య పాత్రలో నటించడం ద్వారా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చింది. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఈ అమ్మడికి విరూపాక్ష సినిమాతో భారీ విజయం దక్కింది. తెలుగులో వరుసగా సార్, విరూపాక్ష, బింబిసార సినిమాలతో సక్సెస్‌లు దక్కాయి. దాంతో ఈ అమ్మడు ఎక్కువ ఆఫర్లు దక్కించుకుంది. ప్రస్తుతం తెలుగులో ఈమె మూడు సినిమాల్లో నటిస్తోంది. మూడు సినిమాలు సైతం ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న అఖండ 2 సినిమాలోనూ ఈమె కీలక పాత్రలో కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు ఆ విషయమై అధికారికంగా క్లారిటీ రాలేదు. నారి నారి నడుమ మురారి సినిమాలోనూ ఈమె నటిస్తున్న విషయం తెల్సిందే. గతంతో పోల్చితే తెలుగులో ఈ సారి మరిన్ని క్రేజీ ప్రాజెక్ట్‌లు చేస్తున్న సంయుక్త మీనన్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. రెగ్యులర్‌గా సోషల్ మీడియా ద్వారా ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సంయుక్త మీనన్ తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపుగా 3.3 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న విషయం తెల్సిందే. ఇన్‌స్టాగ్రామ్‌లో రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తాజాగా ఈమె మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి చీర కట్టు ఫోటోలతో సర్‌ప్రైజ్ చేసింది. ఆకట్టుకునే అందమైన ఎర్ర చీర కట్టు ఫోటోలతో సంయుక్త మీనన్ వైరల్ అవుతోంది. స్లీవ్‌లెస్ బ్లౌజ్ ధరించి, రెడ్ చీర కట్టులో అందంగా ఫోటోలకు ఫోజ్ ఇచ్చిన సంయుక్త మీనన్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 2016లో షైన్ టామ్ చాకో కు జోడీగా పాప్‌కార్న్ సినిమాలో నటించడం ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయింది. తక్కువ సమయంలోనే సంయుక్తకి మలయాళ సినిమా ఇండస్ట్రీలో మంచి గుర్తింపు దక్కింది. ఏడాదికి రెండు మూడు సినిమాలు చేస్తూ వచ్చింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ఉన్న సంయుక్త మీనన్ కాస్త ఆలస్యంగా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చినప్పటికీ ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకు పోతుంది. అందమైన ఈ మలయాళి ముద్దుగుమ్మ టాలీవుడ్‌లో రాబోయే రెండు మూడు ఏళ్లలో వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి అందమైన ఫోటోలను షేర్ చేస్తే మరిన్ని సినిమా ఆఫర్లు వస్తాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

## బాలీవుడ్ దీన స్థితి.. ఇదే ప్రత్యక్ష సాక్ష్యం

బాలీవుడ్ తీవ్ర ఒడిదొడుకులు ఎదుర్కొంటుంది. ఒకప్పుడు సింపుల్‌గా రూ.100 కోట్లు అంతకు మించి వసూళ్లు సాధించిన హీరోలు ఇప్పుడు మినిమం హిట్ కూడా కొట్టలేక ఢీలా పడుతున్నారు. బాలీవుడ్ హీరోల్లో అక్షయ్ కుమార్ తీవ్రమైన ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న విషయం తెల్సిందే. ఒకప్పుడు ఆయన సినిమాలు అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాలుగా నిలిచిన విషయం తెల్సిందే. కానీ గత అయిదు సంవత్సరాల్లో అక్షయ్ కుమార్ నటించిన సినిమాల్లో ఎక్కువ శాతం డిజాస్టర్‌గా నిలిచాయి. పాజిటివ్ రెస్పాన్స్ దక్కించుకున్న సినిమాలు కూడా అతి తక్కువ వసూళ్లు నమోదు చేశాయి. సౌత్ స్టార్ హీరోల సినిమాలు ఫస్ట్ డే కలెక్షన్స్ వందల కోట్లకు మించి నమోదు అవుతున్నాయి. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబడుతూ ఉంటే, హిందీ సినిమాలు లాంగ్ రన్‌లోనూ ఆ స్థాయి వసూళ్లు సొంతం చేసుకోలేక పోతున్నాయి. తాజాగా అక్షయ్ కుమార్ హీరోగా రూపొంది ప్రేక్షకుల ముందుకు వచ్చిన కేసరి చాప్టర్ 2 సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. అక్షయ్ కుమార్ చాలా కాలం తర్వాత భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాడు అంటూ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చిత్ర యూనిట్ సభ్యులు సైతం కేసరి 2 సినిమాను సూపర్ హిట్‌గా ప్రచారం చేస్తున్నారు. పాజిటివ్ రివ్యూలు రావడంతో పాటు, ప్రేక్షకులు సైతం సినిమాకు సోషల్ మీడియా ద్వారా పాజిటివ్ స్పందన తెలియజేస్తున్నారు. దాంతో కేసరి 2 సినిమా హిట్ అని మేకర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అక్షయ్ కుమార్ బాలీవుడ్‌లోనే టాప్ హీరో. ఆయన సినిమాకు సూపర్ హిట్ టాక్ వచ్చినా మొదటి రోజు నమోదు అయిన కలెక్షన్స్ చూస్తే బాలీవుడ్ ఎలాంటి దీన స్థితిని ఎదుర్కొంటుందో అర్థం చేసుకోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా కేసరి 2 సినిమా మొదటి రోజు దాదాపు రూ.15 కోట్లు వసూళ్లు చేసింది. సౌత్ లో ముఖ్యంగా తెలుగు సినిమా ఇండస్ట్రీకి చెందిన స్టార్ హీరోల సినిమాలు ఫ్లాప్ టాక్ దక్కించుకున్నా పాతిక కోట్లకు తగ్గకుండా వసూళ్లు నమోదు చేస్తాయి. కానీ బాలీవుడ్ మూవీ హిట్ టాక్ దక్కించుకున్నా మొదటి రోజు రూ.15 కోట్ల వసూళ్లు నమోదు చేయడం చూస్తే హిందీ సినిమా ఎదుర్కొంటున్న సంక్షోభం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. కేసరి 2 సినిమాకు మొదటి రెండు రోజుల్లో దాదాపు రూ.30 కోట్ల వసూళ్లు నమోదు అయ్యాయి. కరణ్ సింగ్ త్యాగి దర్శకత్వంలో ధర్మ ప్రొడక్షన్స్, లియో మీడియా కలెక్టివ్, కేప్ ఆఫ్ గుడ్ ఫిల్మ్స్ నిర్మించిన ఈ కోర్టు రూం డ్రామా లో అక్షయ్ కుమార్‌తో పాటు మాధవన్ కీలక పాత్రలో నటించాడు. అనన్య పాండే ఈ సినిమాలో ముఖ్య పాత్రలో నటించి మెప్పించింది. కేసరి 2 సినిమాకు లాంగ్ రన్‌లోనూ కనీసం రూ.100 కోట్ల వసూళ్లు నమోదు అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఈ చారిత్రాత్మక నేపథ్యం ఉన్న సినిమాకు ప్రేక్షకుల నుంచి పాజిటివ్ స్పందన వచ్చినా, వసూళ్లు నమోదు కాకపోవడం చూస్తూ ఉంటే, ముందు ముందు పెద్ద హీరోల సినిమాలు థియేటర్ రిలీజ్ స్కిప్ చేసే పరిస్థితులు రావచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499